

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 06 మార్చి 2022 సంపుటి: 03 సంచిక: 179 పేజీలు: 4 వెల: రూ 3-00

## ఉక్రెయిన్‌లో రష్యా తాత్కాలిక కాల్పుల విరమణ



హైదరాబాద్: ఉక్రెయిన్‌లో బాంబులతో విరుచుకుపడుతున్న రష్యా (ఖీబీబబతిజీ) తాత్కాలికంగా కాల్పులను విరమించింది (అవజీబవటతితీవ). పోర్ట్ సిటీ మరియుపోల్, వోల్నావఖా పట్టణాలను రష్యన్ బలగాలు చుట్టుముట్టాయి. అయితే యుద్ధ క్షేత్రం నుంచి పౌరులను తరలించేందుకు అవకాశం కల్పించింది. మాస్కో కాలమానం ప్రకారం శనివారం ఉదయం 10 గంటల నుంచి ఐదున్నర గంటలపాటు కాల్పులను విరమిస్తున్నట్లు (అవజీబవటతితీవ) రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. హ్యూమన్ కారిడార్ కోసం వోల్నావఖా, మరియుపోల్‌లో కాల్పులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని తెలిపింది. ఈ సమయంలో ప్రజలకు ఆహారం అందించనున్నారు. దీంతోపాటు ప్రాథమిక చికిత్స చేయనున్నారు. దీంతోపాటు రెండు పట్టణాల్లో విద్యుత్, నీటి సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నది. గత పదిరోజులుగా ఉక్రెయిన్‌పై రష్యా బాంబుల వర్షం కురిపిస్తున్నది. ఇప్పటికే ఖేర్సన్ నగరంతో అణువిద్యుత్ కేంద్రాలైన చెర్నోబిల్, జపోరిజియా పవర్ ప్లాంట్‌ను తమ ఆధీనంలో తీసుకున్నది. రాజధాని కీవ్‌పై బాంబుల దాడిని ఉధృతి చేసింది. ఉక్రెయిన్ బలగాలు ప్రతిఘటిస్తుండటంతో కీవ్ ఆక్రమణకు రష్యన్ బలగాలు శ్రమిస్తున్నాయి.

రెండుగా చీలిన ఉక్రెయిన్

జపోరిజియా పవర్ ప్లాంటు స్వాధీనంతో రష్యా తన ఆక్రమణ పర్వంలో ఒక దశను విజయవంతంగా పూర్తి చేసినైట్టెంది. భౌగోళికంగా ఉక్రెయిన్‌లో ఒక భాగాన్ని పూర్తిగా వశపర్చుకొన్నది. తూర్పు ఉక్రెయిన్‌లో నీపహ్ నది చాలా కీలకమైనది. ఇది దేశాన్ని రెండుగా విభజిస్తున్నది. ఈ రెండు భాగాల మధ్య వారధిలా ఉన్నది జపోరిజియా పవర్ ప్లాంటు మాత్రమే. ఇప్పుడు దాన్ని స్వాధీనం చేసుకోవడం ద్వారా ఉక్రెయిన్ నుంచి తూర్పు భాగాన్ని పూర్తిగా వేరు చేసింది. ఉక్రెయిన్ నియంత్రణ నుంచి తప్పించింది.

## ‘ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా కేంద్రం సహకారం’



అమరావతి/పోలవరం రూరల్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందిస్తుందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అన్నారు. శుక్రవారం పోలవరంలో పర్యటించిన అనంతరం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ పేరిట ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. దేశంలో బీజేపీ ఒకటి నుంచి మొదలు పెట్టి ఈ రోజు ఈ స్థాయికి చేరుకుందని, ఈ విజయ పయనం వెనుక ఎంతోమంది కృషి ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. దేశంలో మోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ నేతలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో షెకావత్ సమావేశమయ్యారు. ఏపీకి మోదీ అందిస్తున్న వరం పోలవరం అని అన్నారు.

## ఉక్రెయిన్ సంక్షోభంపైనా విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి: మోదీ

లక్నో: ఉక్రెయిన్ సంక్షోభం పైనా విపక్షాలు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రజల బాధలపై వారికి ఎలాంటి పట్టింపూ లేదని విమర్శించారు. సుదీర్ఘంగా సాగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఘట్టంలో చివరి విడత పోలింగ్ ఈనెల 7న జరుగనుండటంతో ప్రధాని తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో శనివారంనాడు విస్తృత ప్రచారం సాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఖజురి గ్రామంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ అనుకూల పవానాలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వాన్ని కొనసాగించాలనే పట్టుదలతో ప్రజలు ఉన్నారని తెలిపారు. తన పట్ల వ్యతిరేకత కారణాంగానే కుటుంబ పాలకులు “వోకల్ ఫర్ లోకల్”, స్వచ్ఛ భారత్ అభియాన్‌పై ఛలోక్తులు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెడుతూ, ఖాదీ వాడకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు ఆ పేరు ఎత్తడానికి కూడా వెనుకాడుతోందని అన్నారు. ఖాదీ, యోగాను అంతర్జాతీయ బ్రాండ్‌లుగా తీర్చిదిద్దిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. ఈ నెల 7న చివరి విడత పోలింగ్ జరగనున్న ప్రాంతాల్లో వారణాసి కూడా ఉంది. 10న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.



## అనంతపురంలో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పర్యటన



అనంతపురం: జిల్లాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసిన్ సంస్థకు నిర్మల శంకుస్థాపన చేయనున్నారు. 500 ఎకరాల్లో 600 కోట్ల వ్యయంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ సంస్థ(నాసిన్) ఏర్పాటు కానుంది. ఇందులో ఐఆర్ఎస్‌కు ఎంపికైన ప్రొబెషనరీ అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టుకు రెండోసారి భూమి పూజ జరుగుతోంది. 2015 ఏప్రిల్‌లో తొలిసారిగా అప్పటి కేంద్ర మంత్రులు వెంకయ్యనాయుడు, అరుణ్ జైట్లీ.. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు భూమి పూజ చేశారు. ఏడేళ్ల తర్వాత మళ్ళీ కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ భూమి పూజ చేస్తున్నారు.

## అసెంబ్లీకి ఉన్న హక్కులపై చర్చించాలని భావిస్తున్నాం: శ్రీకాంత్‌రెడ్డి

అమరావతి: అసెంబ్లీ సమావేశాలపై స్పీకర్ తమ్మినేని సీతారాం, శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలే అత్యంత ప్రాధాన్యంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రజా సమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గతంలో టీడీపీలా కాకుండా మేము ప్రతిపక్షాన్ని గౌరవిస్తున్నాం. చంద్రబాబు కుటుంబ సభ్యుల పేరు తెచ్చి సమావేశాల నుంచి వెళ్లిపోయారు. టీడీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి హాజరవ్వాలి. అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండి రాజకీయం చెయ్యాలని అనుకుంటున్నారు. టీడీపీ బయట మాట్లాడేవి అసెంబ్లీలోకి వచ్చి మాట్లాడాలి. వివేకా హత్యపై తప్పుడు రాతలు, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. దానిపై కూడా అసెంబ్లీ లో మేము చర్చించేందుకు మేము సిద్ధం. అసెంబ్లీ అధికారాలపై సీనియర్ ఎమ్మెల్యే ధర్మాన లేఖ రాశారు. దీనిపై బీఏసీలో స్పీకర్ అనుమతితో చర్చించాలని కోరతాం. అసెంబ్లీకి ఉన్న హక్కులపై కూడా చర్చించాలని భావిస్తున్నట్లు చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.



## ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ: ఎమ్మెల్యే జోగి రమేష్



అమరావతి: కార్యకర్తలను రెచ్చగొట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ ధ్వజమెత్తారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పార్టీ బతికే ఉందని చెప్పుకోవడానికి తాపత్రయపడుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో ఇష్టానుసారం దోచుకున్నారు. బాబు తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు నమ్మరు. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. “ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ. అలాగే పారిపోయేందుకు సిద్ధమైన టీడీపీకి మాటలు ఎక్కువగా వస్తున్నాయి. కార్యకర్తలను రెచ్చగొట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. జన్మభూమి పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్న చంద్రబాబు మళ్లీ వారికి ఆదాయ వనరులు సమకూర్చటానికి ప్రయత్నిస్తున్నారు.

## స్వార్థప్రయోజనాల కోసం పోలవరం తాకట్టు

### నిర్వాసిత కుటుంబాలకు కట్టాల్సిన ఇళ్లపై జగన్ సమాధానం చెప్పాలి

### టీడీపీ నేత, మాజీమంత్రి దేవినేని ఉమా డిమాండ్

అమరావతి మార్చ్ 5 పోలవరం నిర్వాసితులకు అంతా బాగుందని కేంద్రమంత్రికి జగన్ చెప్పించే ప్రయత్నం చేశారని టీడీపీ నేత, మాజీమంత్రి దేవినేని ఉమా అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పునరావసం కింద ఎన్ని ఇళ్లు, ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా చెప్పలేని పరిస్థితిలో సీఎం ఉన్నారని, దాదాపు లక్ష కుటుంబాలకు కట్టాల్సిన ఇళ్లపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర జలవనరుల శాఖ మంత్రి పోలవరం పరిశీలనకు వస్తే రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి అడ్రస్ లేదని, జరిగిన పనులు చెప్పి, కావల్సినవి అడగటంలో విఫలమై సీఎం తన అసమర్థత నిరూపించుకున్నారని ఆయన విమర్శించారు. డీపీఆర్-2కు సంబంధించి రూ. 55,548 కోట్లకు ఆమోదం తెలిపితే, 28 మంది మంత్రులు ఉండి కూడా ఎందుకు ఆర్థిక అనుమతులు పొందలేకపోయారు..? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి పర్యటనలో రూ. 47,725 కోట్లు ఇస్తే చాలని రాజీపడటంలో పిరికితనం ఏంటని, స్వార్థప్రయోజనాల కోసం ఎందుకు పోలవరం తాకట్టు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. సీబీఐ, ఈడీ, బాబాయి హత్య కేసుల్ని నుంచి తప్పించుకునేందుకే జగన్ రాజీపడి కేంద్రం ముందు నోరెత్తలేదని, పోలవరం ప్రాజెక్టుపై సీఎం ఏం మాట్లాడతారు, కేంద్రమంత్రి ఏం చెప్తారని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తుంటే మంత్రుల కార్ పార్కింగ్ గొడవకి పరిమితమయ్యారని ఆరోపించారు.

## విజయవంతంగా ముగసిన మిలాన్

విశాఖపట్నం . మిలాన్ - 2022 ముగిసిం ది. ఎనిమిది రోజల పాటు ప్రజలను అలరించిన నేవి విశాఖ ప్రజలకు స్వీట్ మెమోరీస్ అందించింది. విశాఖ తీరం మిలాన్-2022 నౌకాదళ విన్యాసాలతో నేవీ సిబ్బంది హోరెత్తించారు. సాయం త్రం సూర్యాస్తమయం వేళలో ఆర్కె.బీ చ్ కు చేరుకున్న ప్రజలు నేవీ ప్రదర్శన లకు మంత్రముగ్దులైయ్యారు. లక్షల మంది వీక్షకుల ఆనందోత్సాహాలు, కేరింతల మధ్య సముద్ర జలాలపై నౌకలు, గగనతలంలో యుద్ధవిమా నాలు, మెరైన్ కమాండోలు అబ్బుర పరిచే విన్యాసాలు ఇలా ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఆపరేషనల్ డెమా న్స్ట్రేషన్లో భాగంగా సముద్రం మధ్య లో యుద్ధనౌకల్లోని నావికులను సురక్షి తంగా తీసుకెళ్లే సన్నివేశాలు ఆహ్లాద పరిచాయి. అతివేగంగా దూసుకొచ్చే యుద్ధవిమానాలు గగనతలాన్ని ముద్దాడి అంతర్ధాన మయ్యే విన్యా సాలు ఆకట్టుకున్నాయి. 26 నౌకలు, ఒక జలాంతర్గామి 21 విమానాలు 11 వ మిలాన్ లో పాల్గొని దేశ ప్రజలను ఆకట్టుకున్నాయి. మిలాన్ ముగింపు వేడుకలు ఎబో జలశ్వలో నిర్వహిం చారు. ఆరు విదేశీ నౌకలు వర్చువల్ మోడ్లో ముగింపు వేడుకకు హాజర య్యాయి. ఈ వేడుకల్లో కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ ఎన్ఎం ఆర్ఎడిఎమ్ సంజయ్ భల్లా పాల్గొన్నారు.

## మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నాం: బొత్స



విజయనగరం: మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నామని మంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. టీడీపీ నేతలు తమకు ప్రామాణికం కాదన్నారు. మూడు రాజధానుల నిర్మాణం తమ పార్టీ విధానమని ప్రకటించారు. జిల్లాల పునర్విభజనపై వచ్చిన వినతులను కమిటీ పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఉగాదికి కొత్త జిల్లాల నుంచి పాలన ప్రారంభమవుతుందని బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

## రాజధానిపై చట్టం చేసే హక్కు పార్లమెంటుకే వుంది.. శాసనసభకు లేదు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

హైదరాబాద్ మార్చ్ 5 రాజధానిపై మరో చట్టం తీసుకురావటానికి వీల్లేదని హైకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం రాజధానిపై చట్టం చేసే హక్కు పార్లమెంటుకు ఉందిగానీ శాసనసభకు లేదని తీర్పులో స్పష్టంగా పేర్కొన్నారు. శాసన సభ రాజ్యాంగానికి లోబడి చట్టాలు చేయాలి తప్ప రాజ్యాంగానికి వ్యతిరేకంగా చట్టం చేసే అధికారం లేదని ఆయన వెల్లడించారు. రాజధానిపై మూర్ఖంగా మరో చట్టం చేసినా ఇదే పరిస్థితి ఎదురవుతుందని, ఇకనైనా హైకోర్టు తీర్పును, ప్రజాభిప్రాయాన్ని గౌరవించి అమరావతిని అభివృద్ధి చేయాలని, మూర్ఖపు వైఖరితో అమరావతిని నిర్లక్ష్యం చేస్తే హైకోర్టు తీర్పును కించపరిచినట్లే అవుతుందన్నారు. వైసీపీకి అధికార బలం, అహంకార మదం ఉంది తప్ప ఆలోచన బలం లేదని ఆయన విమర్శించారు.



అభివృద్ధి వికేంద్రీకరణ అంటే మూడు రాజధానులు కాదని, బడ్జెట్టును అన్ని ప్రాంతాలకు సమానంగా పంచి రాష్ట్రం అంతా అభివృద్ధి చేయాలని ఆయన హితవు పలికారు. అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని, మాట్లాడితే అభివృద్ధి వికేంద్రకరణ అని కబుర్లు చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. వైసీపీ 3 ఏళ్ల పాలనలో ఏం అభివృద్ధి చేశారో ఏఏ ప్రాంతంలో ఏ పరిశ్రమలు నెలకొల్పారో చెప్పాలని, వైసీపీ అధికారంలోకి వచ్చాక విశాఖ నుంచి ఐటీ కంపెనీలు పరిశ్రమలు తరలిపోయాయన్నారు. కర్నూల్లో సోలార్ ప్లాంట్ ఆగిపోయిందని, అభివృద్ధి వికేంద్రీకరణకు అర్థం కూడా తెలియకుండా అభివృద్ధి వికేంద్రీకరణ గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

## విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

విజయనగరం: విజయనగరం జిల్లా కురుపాంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు పాముకాటుకు గురైన సంగతి తెలిసిందే. పాము కాటేసిన ముగ్గురు విద్యార్థులలో 8 తరగతి చదువుతున్న రంజిత్‌కుమార్ మృతి చెందాడు. ఈ ఘటనపై సీఎం జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థి రంజిత్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



# సంపాదకీయం

ఆదివారం 06 మార్చి 2022

## ఉక్రెయిన్ విద్యార్థుల ఫ్యూచర్ ఏంటీ..

రష్యా దాడి నేపథ్యంలో తిరిగి ఉక్రెయిన్ ఇప్పట్లో కోలుకునే అవకాశాలు కనిపించడంలేదు. యుద్ధం ముగిసినప్పటికీ విద్యాలయాలు ఇప్పట్లో తెరుచుకునే సూచనలు కనిపించడం లేదు. దీంతో ఉక్రెయిన్ లో ఇప్పటికే రెండు, మూడేళ్ళ వైద్యవిద్య పూర్తిచేసుకున్న తమ భవిష్యత్ పై నీలినీడలు కమ్ముకునే ప్రమాదం ఉందనే భయం పలువురు విద్యార్థుల్లో గూడుకట్టుకుంది. ఉక్రెయిన్ వైద్య విద్యాలయాల్లో చదువుకుంటున్న భారత విద్యార్థులు ఎవరూ ప్రత్యామ్నాయ కోర్సుల్లో చేరగలిగే పరిస్థితి కూడా లేదు. రెండు, మూడేళ్ళు చేసిన వైద్య విద్యాభ్యాసం భవిష్యత్ లో ఎందుకూ కొరగాకుండా పోతుందనే ఆందోళనలో పడిపోతున్నారు భారత విద్యార్థులు.నిజానికి భారతదేశంలో వైద్య విద్య అత్యంత ఖరీదైనది. కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్నది. దేశంలో వైద్యులకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అయినప్పటికీ డిమాండ్ కు తగిన స్థాయిలో వైద్యులను తయారుచేసుకోవడంలో మన ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే వైద్య విద్య కోసం భారత విద్యార్థులు ఇతర దేశాలకు క్యూ కడుతున్నారనేది జగమెరిగిన సత్యం. అలా ఉక్రెయిన్ లో వైద్య విద్యాభ్యాసానికి వెళ్లి, రష్యా యుద్ధం నేపథ్యంలో మధ్యలోనే చదువులు వదిలేసి, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భారత్ కు తిరిగి వచ్చేశారు. ఇంకా అనేక మంది విద్యార్థులు వస్తున్నారు. చదువులు మధ్యలోనే ఆపేసి స్వదేశానికైతే వచ్చేశారు కానీ.. ఇకపై తాము ఏమి చేయాలనే దానిపై వారిలో ఆందోళన నెలకొంది.రష్యా చేసిన బాంబుదాడుల్లో ఉక్రెయిన్ లోని భారతీయ వైద్య విద్యార్థి నవీన్ దుర్మరణం పాలయ్యాడు. ఇంకా వేలాది మంది భారతీయ వైద్య విద్యార్థులు ఉక్రెయిన్ లో చిక్కుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తమ ప్రాణాలకు రక్షణ కల్పించి స్వదేశానికి తీసుకెళ్ళండని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా అభ్యర్థిస్తున్నారు. బంకర్లలో దాక్కుని భయకంపితులతున్నారు. భారత ప్రభుత్వం చొరవ తీసుకుని 'ఆపరేషన్ గంగా' పేరుతో ప్రత్యేక విమానాల్లో వందలాది మందిని స్వదేశానికి తరలించింది. ఇంకా తరలిస్తోంది. ఇంకా వందల మంది విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ఉక్రెయిన్ సరిహద్దులకు తరలి వస్తున్నారు.ఇలాంటి సంఘటనల నేపథ్యంలో ఇన్ని వేల మంది భారతీయ విద్యార్థులు వైద్య విద్య కోసం ఉక్రెయిన్ ఎందుకు తరలి వెళ్ళారనే చర్చ జరుగుతోంది. కేవలం ఉక్రెయినే కాదు.. పలు సోషలిస్ట్ దేశాల్లోనూ భారతీయ విద్యార్థులు వైద్య విద్య అభ్యసిస్తున్నారు. అయితే.. ఎక్కువ మంది ఉక్రెయిన్ లో చదివేందుకు ఆసక్తి చూపుతుండడానికి కారణాలు ఉన్నాయి.మన దేశంలో వైద్య విద్య అత్యంత ఖరీదు. ఇది వాస్తవం. ప్రభుత్వ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు లభిస్తే నాలుగు లక్షల లోపు ఖర్చుతో ఎంబీబీఎస్ పూర్తి చేయెచ్చు. ప్రైవేటు కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు వస్తే ఖర్చు 40 లక్షల దాకా అవుతుంది. ప్రైవేటు కళాశాలలో యాజమాన్య కోటాలో ఎంబీబీఎస్ పూర్తిచేయాలంటే ప్రస్తుతం కోటి నుంచి కోటిన్నర వరకు అవుతోంది. ఇతర ఖర్చులు, పరీక్షల వ్యయం, హాస్టల్ ఫీజులు కలిపి మన దేశంలో తడిసిమోపెడవుతున్నాయి. ధనవంతులు తప్ప మధ్యతరగతి విద్యార్థులు మన దేశంలో ప్రైవేటు కళాశాలల్లో, యాజమాన్య కోటాలో వైద్య విద్య అభ్యసించ గలిగే స్థితి లేదు. అయినప్పటికీ డాక్టర్ కావాలని వీరికి ఉండే బలమైన కోర్కెను అణచిపెట్టుకోలేరు. ఇలాంటి వారందరికీ యుక్రెయిన్ లాంటి కొన్ని దేశాల్లో అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య విద్య అందుబాటులో ఉంది. ఉక్రెయిన్ లో పది నుంచి 16 లక్షల ఖర్చుతోనే వైద్య విద్య పూర్తి చేయెచ్చు. ఉక్రెయిన్ లో జీవన వ్యయం కూడా సాధాణంగానే ఉంటుంది. ఆహారం, వసతి ధరలు భారత్ తో సమానంగా ఉంటాయి. పెద్దగా ఖర్చు కాకుండానే వైద్య పట్టా పొందొచ్చు. పైగా ఈ విద్యకు బ్యాంకుల నుంచి రుణాలు కూడా లభిస్తాయి. భారత్ లో వైద్య విద్య ప్రవేశపరీక్ష చాలా కష్టతరం. ఇది కూడా విదేశాల వైపు మన విద్యార్థుల చూడడానికి కారణం అంటున్నారు. భారత్ లో అయితే.. సీటు కోసం లక్షల మందితో పోటీపడాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సీట్లు ప్రతి 18 మంది పోటీదార్లకు ఒకటి మాత్రమే ఉంది. ఇంటర్, పీయూసీ లేదా తత్సమానమైన పరీక్షల్లో ఎన్నిమార్కులొచ్చినా విద్యార్థి సాధారణ విద్యాభ్యాసంలో ఎంత ప్రతిభావంతుడైనా నీట్ పోటీ పరీక్షకు వచ్చేసరికి పరిస్థితి భిన్నంగా ఉంటుంది. సాధారణ పరీక్షల్లో ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులు కూడా నీట్ లో అర్హత సాధించలేని సందర్భాలు ఉంటున్నాయి. ఉక్రెయిన్ వంటి దేశాల్లో వైద్య విద్య పట్ల ఆసక్తి పెరగడానికి ఇది కూడా ఓ కారణం.ఉక్రెయిన్ లోనే 394 పైగా వైద్య విశ్వవిద్యాలయాలున్నాయి. వీటిలో 18 విశ్వవిద్యాలయాల్ని భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. వీటిలో వేలాది మంది భారతీయ విద్యార్థులున్నారు. భారత్ తో పోలిస్తే సోవియట్ యూనియన్ పరిధిలో వైద్యవిద్యకు అధిక ప్రాధాన్యత ఉంది. అలాగే బల్గేరియా రొమేనియా, పోలెండ్ వంటి దేశాల్లో కూడా వైద్యరంగాన్ని పటిష్టం చేశారు. ఆయా దేశాల్లో కూడా వైద్య విద్య భారత్ తో పోలిస్తే అతి తక్కువ ఖర్చుతోనే చేయొచ్చు.దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో గత ఏడాది నిర్వహించిన వైద్య విద్య ప్రవేశపరీక్షనిట్ కు 18.10 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో కొంత శాతం విద్యార్థులు మాత్రమే అర్హత సాధించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలన్నింటిలో కలిపి అందుబాటులో ఉన్న మెడికల్ సీట్లు 25 వేలు మాత్రమే. ప్రైవేటు కళాశాలల్లో 60 శాతం సీట్లు యాజమాన్య కోటాలోనే ఉంటాయి. 10 శాతం మాత్రమే కన్వీనర్ భర్తీ చేయగలుగుతారు. జాతీయ స్థాయిలో ప్రతి కళాశాలలోనూ ఎస్.సీ, ఎస్ టీ, బీసీ, ఓబీసీ వర్గాలకు నిర్ణీత శాతంలో రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటుంది. మిగిలిన సీట్లే ఓపెన్ కేటగిరీలో మెరిట్ ఉన్న వారికి దక్కుతాయి. భారత్ లో మూడు దశాబ్దాల క్రితమే ప్రైవేటు వైద్య కళాశాలల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి. అప్పట్నుంచి ప్రభుత్వం వైద్య కళాశాలల ఏర్పాటు, నిర్వహణ పట్ల తన బాధ్యతను నెమ్మదిగా తగ్గించుకుంది. దీంతో కొత్త కళాశాలలు వచ్చినా 50 శాతం సీట్లు యాజమాన్య కోటాకే దఖలు అవుతున్నాయి. మిగిలిన 50 శాతంలో సగానికి పైగా రిజర్వేషన్ల ప్రకారం భర్తీ చేయాలి. మిగిలిన సీట్లే నీట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి.ఉక్రెయిన్ లో చదివినా మరెక్కడ వైద్యపట్టా పొందినా భారత వైద్యుల్లో అత్యధికులు మన దేశంలోనే సేవలందించేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పైగా మన దేశంలో వైద్యుల కొరత కూడా ఎక్కువే. యుద్ధం కారణంగా చదువులు మధ్యలోనే ఆపి ఉక్రెయిన్ నుంచి వెనక్కి వస్తున్న విద్యార్థులంగా వైద్య విద్య పట్ల ఆసక్తి కలిగి, వైద్యులుగా రాణించాలనే ఆకాంక్షతో అక్కడికెళ్ళినవారే.

# వైసీపీలో కొత్త పల్లి రచ్చ



ఏలూరు, మార్చి 5, (న్యూస్ పల్స్)కొత్తపల్లి సుబ్బారాయుడు సీనియర్ నేత, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆయన మూడు పదవులను అనుభవించారు. అదే సమయంలో ఆయన నాలుగు పార్టీలు మారారు. టీడీపీ, ప్రజారాజ్యం, కాంగ్రెస్, వైసీపీ ల తీర్థం పుచ్చుకున్న కొత్తపల్లి సుబ్బారాయుడు మరోసారి పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారనే అనిపిస్తుంది. ఆయన నర్సాపురంనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ ఆందోళన చేస్తున్నారు. వైసీపీలో ఉండి ఆయన ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారు. నరసాపురం నుంచి ముదునూరు ప్రసాదరాజును గెలిపించినందుకు తనను తాను చెప్పుతో బహిరంగ సభలో కొట్టుకున్నారు. ఇది పార్టీ మారేందుకు సంకేతమనే అంటున్నారు. ఆయన ఏ పార్టీలోకి వెళతారన్నది పక్కన పెడితే ఎన్నికలకు ముందు పార్టీ మారడం కొత్తపల్లి సుబ్బారాయుడుకు అలవాటు. పశ్చిమ గోదావరి జిల్లాలో నరసాపురం నుంచే ఆయన రాజకీయాలను ప్రారంభించారు. ఎన్నోసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి అయ్యారు. నరసాపురం ఎంపీగా గెలిచిన చరిత్ర కొత్తపల్లి సుబ్బారాయుడిది. నాలుగు పార్టీలు మారి... 2004లో టీడీపీ ఓడిపోయినా కొత్తపల్లి సుబ్బారాయుడు మాత్రం విజయం సాధించారు. 2009లో? ప్రజారాజ్యం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. తర్వాత కాంగ్రెస్ లో చేరిన ఆయన 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికలకు ముందు వైసీపీలోకి వెళ్లి మళ్లీ ఓడిపోయారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడంతో మళ్లీ టీడీపీలో చేరిపోయారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు. మరోసారి కొత్తపల్లి సుబ్బారాయుడి మనసు మారింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన తిరిగి వైసీపీలోకి చేరిపోయారు. టిక్కెట్ దక్కకపోయినా పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేశారు. వైసీపీలోకి వచ్చినా ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. దీంతో ఆయన పార్టీ మారేందుకు సిద్ధపడినట్లే కనపడుతుంది. ఆయన ఎప్పుడు ఏ పార్టీ మారతారో ఆయనకే తెలియదు. ఈసారి ఏ పార్టీలోకి మారతారన్నది ఆసక్తికరంగా మారింది. జనసేన వైపు చూస్తున్నారని కొందరు చెబుతున్నారు. జనసేన, టీడీపీ పొత్తులో తాను ఎమ్మెల్యే అవుతానని ఆయన భావిస్తున్నారు. మొత్తం మీద జనసేనలోకి జంప్ చేస్తే ఏపీలో ఉన్న అన్ని పార్టీలూ ఆయన మారి రికార్డు సృష్టించినట్లేనని అనుకోవాలి.

# పైకి మేకపోతు గాంభీర్యం... కిం కర్తవ్యం

విజయవాడ, మార్చి 5,కింకర్తవ్యం.. ఏమిటి చేయడం? ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ముందున్న పెద్ద ప్రశ్న ఇది.రాష్ట్ర రాజధాని విషయంలో, రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు సర్కార్ ' కు ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. నిజమే, ఇలాంటి తీర్పు ఏదో వస్తుందనే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ముందుగానే మూడు రాజధానుల చట్టాన్ని ఉపసంహరించుకుంది. సీఆర్డీఏ చట్టాన్ని కోర్టు గడప దాటించే ప్రయత్నం చేసింది. కానీ, కుదరలేదు. ప్రభుత్వం చట్టాన్ని ఉపసంహరించుకోవడం వెనక ఉన్న ఉద్దేశాలను హైకోర్టు గుర్తించింది. సర్కార్ వెనకడుగు వేసింది, రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల పై మరింత బలంగా పంజా విసిరేందుకే అనే నిజాన్ని, సర్కార్ నైజాన్ని న్యాయస్థానం గ్రహించింది. నిజానికి అందులో దాపరికం ఏమీలేదు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, మంత్రులు, వైసీపీ నేతలు ఎవరి భాషలో వారు, చట్టాన్ని వెనక్కి తీసుకున్నా మూడు రాజధానుల సంకల్పం మారలేదని చెపుతూనే ఉన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరిట మూడు రాజధానులకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాదిస్తూనే వచ్చారు. చివరకు, కోర్టు సమర్పించిన అఫిడవిట్'లోనూ అదే విషయం బ్లాక్ అండ్ వైట్'లో చూపించారు. అందుకే, ప్రభుత్వం చట్టాన్ని ఉపసంహరించుకున్నా, న్యాయస్థానం అదే చట్టం పై రైతులు దాఖలు చేసిన పిటీషన్లపై విచారణ కొనసాగించి, సహజ న్యాయానికి దగ్గరగా ఉండే సంచలన తీర్పును ఇచ్చింది.తాజా తీర్పులో రాష్ట్ర హై కోర్టు, సర్కార్ దృఢ / దుష్ట సంకల్పం అడుగులు ముందు పడకుండా ముందరి కాళ్ళకు బంధాలు వేసింది.నిజానికి జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఇది గట్టి ఎదురుదెబ్బ. ఇంకా గట్టిగా, స్పష్టంగా చెప్పాలంటే చెంప దెబ్బ అంటున్నారు విశ్లేషకులు. అదలా ఉంటే, ఈ చిక్కులలోంచి బయట పడేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం సహా అనేక ప్రత్యామ్నాయాలను అలోచిస్తునట్లు తెలుస్తోంది. అయితే, జగన్ రెడ్డి ప్రభుత్వం రాజధాని విషయంలో ఇప్పటికే పీకలలోతుకు మునిగిపోయింది, తనకు తానుగా సృష్టించుకున్న చిక్కుల్లోంచి బయటపడడం అయ్యే పని కాదని స్తున్నారు. ఒక విధంగా రాష్ట్ర హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ప్రభుత్వాన్ని అన్నిపక్కల నుంచీ కట్టడి చేసిందని అంటున్నారు. భూ సమీకరణలో భాగంగా రైతులతో చేసుకున్న ఒప్పందానికి కట్టుబడి, రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) చట్టానికి అనుగుణంగా రాజధాని నగరాన్నీ, ప్రాంతాన్నీ అభివృద్ధిచేయాలన్న హైకోర్టు ఆరునెలల్లో మాస్టర్ ప్లాన్ అమలు పూర్తిచేయాలనీ, మౌలిక సదుపాయాల నిర్మాణం, కనీసావసరాలు తీర్చడం నెలరోజుల్లో జరగాలని ఆదేశించింది. భూములు ఇచ్చిన రైతులకు అన్ని సౌకర్యాలతో అభివృద్ధిపరచిన ప్లాట్లు మూడునెలల్లో అప్పగించాలని, అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు తనకు నివేదికలు ఇస్తుండాలని నిర్దేశించింది. అంటే ఒక విధంగా న్యాయస్థానం ప్రభుత్వాన్ని గట్టిగా కట్టి పడేసిందని అనుకోవచ్చునని అంటున్నారు. నిజమే, కోర్టు తీర్పు వచ్చిన తర్వాత కూడా ఇప్పటికీ కొందరు మంత్రులు ప్రభుత్వం మూడు రాజధానులకు కట్టుబడి ఉందని అంటున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ తమ విధానమని పాత పాటనే మళ్ళీ ఎత్తుకున్నారు. అలాగే, రాష్ట్ర హై కోర్టు తీర్పు పై సుప్రీం కోర్టుకు వెళతామని ప్రకటించారు. నిజానికి, ఇది దింపుడు కళ్ళెం ఆశా లేక నిజంగా అలాంటి ఆవకాశం ఉందా? అంటే న్యాయనిపుణులు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్ళినా, వెళ్ళక పోయినా, జగన్ రెడ్డి ప్రభుత్వానికి కొత్తగా ఎలాంటి ఊరట ఉండక పోవచ్చనే అంటున్నారు. అందుకే కావచ్చును ప్రభుత్వం కూడా, తుది నిర్ణయం విషయంలో కిందా మీదా అవుతోందని అధికార వర్గాల సమాచారంగా వుంది. ఇంతవరకు జగన్ రెడ్డి ప్రభుత్వం, మూడు ముక్కలాటను ఇష్టా రాజ్యంగా నడిపించింది. దాదాపు 800 రోజులకు పైగా విభిన్న రూపాల్లో ఉద్యమాలు చేస్తున్న అమరావతి రైతులను, మహిళలను అనేక విధాల వేధింపులకు గురిచేసింది. అయినా, చివరకు కోర్టు తీర్పురూపంలో ధర్మం జయించింది.అందుకే, ఇప్పటికైనా, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం,అధికార పార్టీ, మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూడు రాజధానుల మంకు పట్టును వదిలి కోర్టు తీర్పును గౌరవించడం అన్ని విధాలా శ్రేయస్కరం అంటున్నారు.రాజధాని నిర్మాణం అడుగు ముందుకు సాగలేదు. రాష్ట్రం రాజధాని లేని అనాథగా మిగిలిపోయింది. ఈనేపథ్యంలో రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కనిపించినా, నిజానికి అది ప్రభుత్వానికి వ్యతిరేక తీర్పు కాదు. ఇంకా మాట్లాడితే, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వానికి హై కోర్టు ఒక సువర్ణ అవకాశం కలిపించింది. ఇక ఈ అవకాశాన్ని. ఎలా ఉపయోగిం చుకోవాలి అనేది ఇపుడు జగన్ రెడ్డి చేతిలోనే వుంది. ఎప్పటిలా మొండికి పోతే, రాష్ట్రం తీవ్రం నష్టపోతుందని అంటున్నారు.

# ఆర్జిత సేవలు, హోటళ్లపై..సుబ్బారెడ్డి యూ టర్న్




తిరుమల, మార్చి 5,'తిరుమలలో ప్రైవేట్ హ్పటళ్లకు అనుమతి రద్దు..', 'శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ ధరల పెంపు' కొద్ది రోజుల క్రితం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులను బాగా ఇబ్బంది పెట్టిన టీటీడీ నిర్ణయాలివి. కొద్ది రోజుల క్రితం తిరుమలలో చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారని మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల నుంచి ఒక్కసారిగా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. నిర్ణయించిందే తడవు అన్నట్లు కొండమీద ప్రైవేట్ హ్పటళ్లను మూసేయాలని అధికారులు హుకుం జారీ చేయడం భక్తుల్లో తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. ఈ రెండు నిర్ణయాలపైనా భక్తుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు, ప్రతిఘటన ఎదురవడంతో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తోకముడవక తప్పలేదు. ఆ రెండు అంశాలపైన బోర్డు సమావేశంలో చర్చ జరిగింది కానీ.. అమలుకు నిర్ణయం తీసుకోలేదంటూ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కడం విశేషం.తిరుమల కొండపై దశాబ్దాలుగా తాము చేస్తున్న హ్పటల్ వ్యాపారాన్ని అకస్మాత్తుగా మూసేయాలంటే.. తమ జీవితాలు రోడ్డున పడతాయంటూ వ్యాపారులు గగ్గోలు పెట్టారు. హ్పటళ్లు మూసేయడంతో తిరుమలకు తరలి వచ్చే లక్షలాది మంది శ్రీవారి భక్తులు అన్నమో రామచంద్రా అంటూ ఆర్తనాదాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తుల్లో వృద్ధులు, బాలింతలు, పిల్లలు కూడా అధిక సంఖ్యలోనే ఉంటారు. దేవుని దర్శనానికి వచ్చే చక్కెర వ్యాధిగ్రస్తులకు సకాలంలో ఆహారం దొరక్కపోతే వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది. అలాగే పిల్లలకు పాలు దొరక్కపోతే ఆకలితో అలమటించిపోతారు. సాధారణ భక్తులు కూడా అల్పాహారం లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడతారు. కొండపై హ్పటళ్లు లేకపోతే ఇలాంటి కష్టాలన్నీ భక్తులకు ఎదురవుతాయని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం అయింది.అలాగే.. శ్రీవారి ఆర్జిత సేవల ధరలు పెంచుతున్నట్లు.. అది కూడా రెండు నుంచి ఐదు రెట్ల వరకూ ధరలు పెంచాలని టీటీడీ పాలకమండలి నిర్ణయించినట్లు పెంచాలని నిర్ణయించిన ధరల పట్టికలతో పాటుగా మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నిర్ణయాన్ని కూడా భారీ సంఖ్యలో భక్తులు వ్యతిరేకిస్తుండడం గమనార్హం. ఈ రెండు అంశాలపైనా చర్చ మాత్రమే జరిగిందని, తిరుమలలో శ్రీవారికి జరిగే ఏ ఆర్జిత సేవల ధరలను పెంచే ఉద్దేశం లేదని స్పష్టం చేయడం విశేషం. అలాగే.. తిరుమలలో ప్రైవేట్ హ్పటళ్ల మూసివేత నిర్ణయంపై ఆయన స్పందిస్తూ.. స్వామి దర్శనానికి ఎంత మంది భక్తులు వచ్చనా అన్నప్రసాదం విషయంలో ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటామని వివరణ ఇచ్చారు. శ్రీవారి భక్తులందరికీ ఉచితంగా అన్నప్రసాదం అందించాలని ఆలోచన మాత్రమే చేశామన్నారు. ఆ ఆలోచనను ఇప్పటికి ఇప్పుడు అమలు చేయలేమని చెప్పడం విశేషం.తిరుమలలో ప్రైవేటు హ్పటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు యధావిధిగా కొనసాగుతాయని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పడం వెనుక భక్తుల ఆగ్రహానికి భయపడినట్లే ఉందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తిరుమలలో ఎవ్వరికీ ఇబ్బంది లేని విధంగా హ్పటళ్ల తొలగింపుపై నిర్ణయం తీసుకుంటామంటూ కాస్త మేకపోతు గాంభీర్యాన్ని కూడా ఆయన ప్రదర్శించారు.శ్రీవారి ఆర్జిత సేవలను ఏప్రిల్ 1 నుంచి పునరుద్ధరిస్తామని చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు. కోవిడ్ కారణంగా రెండేళ్లుగా నిలిచిపోయిన సర్వదర్శనాన్ని వారం రోజుల క్రితమే ప్రారంభించామన్నారు. దాంతో శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఉత్తర భారతదేశం నుంచి వచ్చే స్వామివారి భక్తుల కోసం త్వరలో చపాతీలు, రొట్టెలను అన్న ప్రసాదంలో అందిస్తామని చెప్పారు. తిరుమలలో మరో రెండు చోట్ల అన్న ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో శుక్రవారంనాడు అన్న ప్రసాద భవనం కమాండ్ కంట్రోల్ ను పరిశీలించిన సందర్భంగా సుబ్బారెడ్డి ప్రైవేట్ హ్పటళ్లు, రెస్టారెంట్లు యధాతథంగా కొనసాగుతున్నాయి.

# ఆశల పల్లకిలో... ఊరేగుతూ

విజయవాడ మార్చి 5, చంద్రబాబు తనకు తాను ఒక ప్రపంచాన్ని సృష్టించుకుంటారు. అధికారంలో లేనప్పుడల్లా ఆయన చేసేది అదే. ఆ ప్రపంచంలో తానే ముఖ్యమంత్రి. తన ఆదేశాలే అమలు కావాలని ఆకాంక్షిస్తారు. గతంలోనూ ఇలాగే ఉండేది. అయితే ఇప్పుడు అది మరింత ముదిరింది. తాను చెప్పిందే జరగాలంటాడు. తాను చేసిందే మంచి నిర్ణయాలు, జగన్ చేసినవన్నీ తప్పుడు నిర్ణయాలని ఆయన అభిప్రాయం. అంతేకాదు తన అభిప్రాయాన్ని బలవంతంగా నేతలపైన కూడా రుద్దుతుంటారు. జగన్ నిర్ణయాల్లో కొన్ని తప్పులు ఉండొచ్చు. అలాగని అన్నీ నిర్ణయాలను తప్పు పడితే ప్రతిపక్ష నేత అనిపించుకోరు. కానీ చంద్రబాబు మాత్రం జగన్ వేసే ప్రతి అడుగును వ్యతిరేకిస్తుంటారు. 2019 ఎన్నికల నాటికి జగన్ కు ఎటువంటి అధికారం లేదు. అందుకే చంద్రబాబు గత ఎన్నికల్లో పులివెందుల పంచాయతీ, రౌడీ రాజకీయం, లక్షల కోట్ల అక్రమాస్తులు అంటూ ప్రచారం చేసినా నమ్మ లేదు. ఇప్పుడు చంద్రబాబుకు జగన్ ను విమర్శించేందుకు పాయింట్లు అయితే దొరికాయి. వ్యతిరేకతే తనను.... అయితే చంద్రబాబు మాత్రం ఈసారి జగన్ పై ఉన్న వ్యతిరేకత తనను మళ్లీ సీఎం కుర్చీ మీద కూర్చోపెడుతుందన్న నమ్మకంతో ఉన్నారు. అందుకే ఆయన బిందాస్ గా ఉన్నట్లు కన్పిస్తుంది. ఈసారి పొత్తులతో వెళుతుండటం, జగన పై అసంతృప్తి తనకు ఖచ్చితంగా విజయం తెచ్చి పెడుతుందన్న విశ్వాసం చంద్రబాబులో పదే పదే కన్పిస్తుంది. అందుకే ఆయన సమీక్షలకే పరిమితమవుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను తెలుసుకోకుండానే ఆయన మితిమీరిన విశ్వాసంతో ఉన్నట్లు అనిపిస్తుంది. పొరుగు రాష్ట్రాల్లో.... కానీ పొరుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను ఆయన గుర్తులేదోమో. తెలంగాణలో కేసీఆర్ ను రెండుసార్లు అక్కడ ప్రధాన ప్రతిపక్షం ఓడించలేకపోయింది. తమిళనాడులోనూ డీఎంకే రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి కోసం ఎన్నికల్లో పోరాడాల్సి వచ్చింది. మూడో సారి కాని స్టాలిన్ కు ముఖ్యమంత్రి పదవి దక్కలేదు. ఒడిశాలో అయితే ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కు తిరుగులేకుండా పోయింది. అందుకే జనంలో వ్యతిరేకత ఉందని, అదే తనకు లాభిస్తుందని కార్యాలయంలో కూర్చుని తన ప్రపంచంలో విహరిస్తుంటే మాత్రం చంద్రబాబుకు మరోసారి భంగపాటు తప్పదు. ఇప్పటికైనా జనంలోకి వెళ్లి ప్రతిపక్ష నేతగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పార్టీ నేతలు సయితం కోరుకుంటున్నారు.

# శివాజీ గరుణపురాణం- 2



విజయవాడ మార్చి 5, శివాజీ మళ్లీ వచ్చారు. ఆపరేషన్ గరుడ 2.ా ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఈసారి అంతకుమించి అంటున్నారు. వైసీపీకి బిగ్ షాక్ తగలనుందని సంచలన వార్త మోసుకొచ్చారు. ఒకరు ఇద్దరు కాదు.. అధికార పార్టీకి చెందిన 49 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు.. వేరే పార్టీతో టచ్‌లో ఉన్నారని పొలిటికల్ బాంబ్ పేల్చారు. రాబోయే రోజులు వైసీపీకి గడ్డు రోజులని.. ఓటుకు 50 వేలు ఇచ్చినా ఈసారి వైసీపీ గెలిచే పరిస్థితి లేదని చెప్పారు. మూడు రాజధానుల నిర్ణయం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని శివాజీ అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే యోచనలో జగన్ ఉన్నట్టు తెలుస్తోందని.. మూడు రాజధానుల అంశాన్ని ఎన్నికల అస్త్రంగా మార్చుకుని వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలోనే ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని శివాజీ అన్నారు. శివాజీ అన్నారంటే.. అందులో ఎంతోకొంత నిజం ఉండే ఉంటుంది. అందుకే, జగన్ సర్కార్ ఉలిక్కిపడుతోంది. వైసీపీలో వణుకు మొదలైంది. మందడంలో అమరావతి రైతులు నిర్వహించిన విజయోత్సవ సభకు సినీనటుడు శివాజీ హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో మూడు రాజధానుల అంశాన్ని ప్రధాన ఎన్నికల అస్త్రంగా చేసుకుంటారని శివాజీ చెప్పారు. అమరావతియే రాష్ట్ర రాజధానిగా అటు కేంద్రం, ఇటు న్యాయస్థానాలు గుర్తించాయని.. కానీ జగన్ మాత్రం గుర్తించడం లేదని విమర్శించారు. అమరావతి విషయంలో కుల ప్రస్తావన తీసుకువచ్చారని.. ఈ రోజుల్లో కూడా కులం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని శివాజీ ప్రశ్నించారు. కోర్టు తీర్పుతోనైనా సీఎం జగన్ మనసు మార్చుకోవాలని శివాజీ హితవు పలికారు. రాష్ట్రం అంటే అభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ రాజధాని విషయంలో పోరాడేందుకు కలిసి రావాలని.. అన్యాయంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ప్రజా వేదికను కూల్చిన రోజే ప్రజలు ప్రశ్నించి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదని విమర్శించారు. అమరావతి ఉద్యమ స్ఫూర్తితోనైనా ప్రజలంతా కలిసి రావాలని సూచించారు.జనసేన పార్టీ, టీడీపీలకు రాష్ట్ర భవిష్యత్ గురించి పట్టదా అంటూ శివాజీ ప్రశ్నించారు. ప్రతిసారి కోర్టుల జోక్యం కుదరదని అయితే ప్రజల పక్షాన్ని ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత విపక్షాలకు ఉందని శివాజీ గుర్తు చేశారు. ప్రత్యేక హోదా, పునర్విభజన చట్టంలోని హామీలను సాధిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ప్రగల్భాలు పలికిన వైఎస్ జగన్.. సీఎం అయ్యాక హోదాపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలు బాధిస్తున్నాయని శివాజీ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ప్రత్యేక హోదా సాధన విషయంలో సీఎం జగన్ ఏం చెప్తారని నిలదీశారు. పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి శివాజీ కీలక వ్యాఖ్యలు చేశారు. పారిశ్రామిక వేత్తలే రాజకీయాలను కలుషితం చేస్తున్నారనీ విమర్శించారు. వ్యాపార వేత్తలు రాజకీయాలకు దూరంగా ఉంటే ఈ దేశానికి ఎలాంటి సమస్యలు రావని ప్రజలంతా సంతోషంగా ఉంటారంటూ శివాజీ అన్నారు

# బీచ్ క్లీనింగ్

విశాఖపట్నం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విశాఖ జూ క్యూరేటర్ నందిని సలారియా పేర్కొన్నారు.విశాఖ జూ వెనకవైపు సాగర్ నగర్ బీచ్ వద్ద హాస్టల్ క్లీనప్ పేరుతో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ నందిని సలారీయా మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం అనేది ఒక వ్యాధి లా రోజురోజుకు పెరిగి సముద్రంలోని జీవాలను నాశనం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా బీచ్ ఒడ్డున పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగిం దన్నారు. తద్వారా ప్రజల్లో ప్లాస్టిక్ వాడకం పై కలిగే అనర్థాలను తెలియజేసేందుకు కృషి చేసినట్లు అవుతుందన్నారు.

# మేకపాటి ఫ్యామిలో పోస్టుల రచ్చ

నెల్లూరు, మార్చి 5, జగన్ రాజేసిన చిచ్చు కారణంగా మేకపాటి కుటుంబం రెండుగా చీలనుందా...? జగన్ కావాలనే మేకపాటి రాజమోహన్ రెడ్డికి చెక్ పెట్టేందుకు కొత్త వ్యూహం రచించాడా...? దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మరణంతో రాజకీయంగా ఆ కుటుంబాన్ని బలహీన పరిచేందుకు వ్యూహం పన్నారా..? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం అవుననే అనిపిస్తుంది. మేకపాటి కుటుంబంలో తాజాగా జరుగుతున్న పరిణామాలు అందుకు సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయి. మేకపాటి కుటుంబంపై రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల పొలిటికల్ టాక్ నడుస్తోంది.నెల్లూరు జిల్లాలో ఆనం, నల్లపరెడ్డి, నేదురుమల్లి కుటుంబాల తరువాత మేకపాటి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. మాజీ ముఖ్యమంత్రులు. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి లాంటి రాజకీయ కురువృద్ధులతో కూడా విభేదించి రాజకీయంగా నిలదొక్కుకున్న కుటుంబం మేకపాటి కుటుంబం. చివరిగా వైఎస్సార్ తో సఖ్యతగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో ఓ వెలుగు వెలిగింది ఈ కుటుంబం. రాజశేఖరరెడ్డి మరణానంతరం మేకపాటి కుటుంబం జగన్ కు అండగా నిలిచింది. కాంగ్రెస్ హైకమాండ్ ను ఎదిరించి ఎంపీ, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి జగన్ కు తోడుగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మేకపాటి కుటుంబం పదవులు త్యాగం చేసి ఆర్దికంగా, రాజకీయంగా జగన్ కు మద్దతుగా నిలిచింది.సీన్ కట్ చేస్తే.. 2019 ఎన్నికల్లో రాజమోహన్ రెడ్డికి ఎంపి టిక్కెట్ ఇవ్వకుండా జగన్ షాకిచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు జగన్ ముఖం చూసేందుకైనా మేకపాటి రాజమోహన్ రెడ్డి ఇష్టపడలేదట. ఆ తరువాత రాజమోహన్ రెడ్డికి టీటీడీ చైర్మన్ పదవి వస్తుందని ప్రచారం జరిగింది. కొందరు నేతలు రాజమోహన్ రెడ్డి త్యాగానికి ప్రతిఫలంగా మంచి పదవి ఇవ్వాలని జగన్ వద్ద మొరపెట్టారట. దానికి జగన్ స్పందిస్తూ.. ఆయన కొడుకు గౌతమ్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చాం కదా.. అని చెప్పి మరోసారి అవమానించారట. దీంతో జగన్ కు రాజమోహన్ రెడ్డికి ఇంకాస్త దూరం పెరిగిందంటారు. అదలా ఉండగా.. మంత్రి మేకపాటి గౌతమ్ అకాల మరణం ఆ కుటుంబాన్ని మరింత చిక్కుల్లో పడేసింది. గౌతమ్ మరణంతో ఆ కుటుంబంపై మరింత బాధ్యత పెంచింది. కొడుకు చూసుకుంటాడులే.. అనుకుని ప్రశాంతంగా ఉన్న సమయంలో గౌతమ్ రెడ్డి మరణించడంతో రాజమోహన్ రెడ్డి మరింతగా కుంగిపోయారు.జగన్ రెడ్డి మేకపాటి రాజమోహన్ రెడ్డిపై మరో బాంబు పేల్చినట్లు తెలుస్తోంది. ఉప ఎన్నికల్లో గౌతమ్ రెడ్డి సతీమణి కీర్తిరెడ్డి పేరు తెరమీదకు తెచ్చారట జగన్ రెడ్డి. దీంతో ఆ కుటుంబం సంక్షోభంలో పడిందంటున్నారు. నిజానికి మేకపాటి కుటుంబంలోని మహిళలు ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. ఇప్పుడు తన కోడలికి ఎమ్మెల్యే పదవిని ఆశ చూపి తమ కుటుంబంలో జగన్ రెడ్డి చిచ్చురగిలించారని మేకపాటి రాజమోహన్ రెడ్డి కోపంతో రగిలిపోతున్నారట. అసలే కొడుకును కోల్పోయిన బాధలో ఉంటే తన కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జగన్ దుర్మార్గమైన పన్నాగం పన్నారని రాజమోహన్ రెడ్డి తన సన్నిహితుల వద్ద వాపోయారట.వాస్తవానికి గౌతమ్ మరణం తరువాత ఆ బాధ్యతలు మేకపాటి రాజమోహన్ రెడ్డికి ఇస్తారని, ఉప ఎన్నికలలో ఆయన పోటీ చేస్తారని, మంత్రి పదవిని కూడా ఆయనకు కట్టబెడతారని కార్యకర్తలు ప్రచారం చేశారు. ఈ విషయం ముందు నుండే పసిగట్టిన జగన్ తన ఎత్తుగడను ముందే అమలు చేశారని ఇప్పుడు తెలియడంతో మేకపాటి కంగుతిన్నారట. గౌతమ్ చనిపోయిన వెంటనే జగన్ సతీ సమేతంగా వెళ్లి ఓదార్చారు. తరువాత అంత్యక్రియలకు ఆయన సతీమణి భారతీరెడ్డిని రంగంలోకి దించారు.

గౌతమ్ రెడ్డి భార్య చెవిలో 'నువ్వే ఎమ్మెల్యే.. రెడీగా ఉండు.. మేం అండగా ఉంటాం' అని చెప్పారట.అప్పటి వరకూ రాజమోన్ రెడ్డి మాట జవదాటని కోడలిగా పేరున్న కీర్తిరెడ్డి ఒక అడుగు ముందుకేసి, తాను ఎమ్మెల్యే అయిపోయినట్టు ఫీలయి రోజుకు రెండుసార్లు భారతీరెడ్డితో మాట్లాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు ఎమ్మెల్యే ఇస్తే.. మంత్రి పదవి కూడా ఇవ్వాల్సి వస్తుందని జగన్ ముందుగానే ఇలాంటి స్కెచ్ వేశారని రాజమోహన్ రెడ్డికి తెలిసిపోయింది. ఈ మధ్య కాలంలో గౌతమ్ రెడ్డి శాఖను అప్పలరాజుకు అప్పచెప్పి.. ఇక మేకపాటికి లేదని చెప్పకనే జగన్ చెప్పారంటున్నారు. కీర్తిరెడ్డికి ఉప ఎన్నికలలో అవకాశం ఇస్తున్నామని ఇప్పటికే ఆయన దూతల చేత తెలియజేశారు. దీంతో ఇప్పుడు మామా కోడళ్ల మధ్య చాలా దూరం పెరిగిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

## తిరుమలలో సౌరకాంతులు వెలుగులు

తిరుమల, మార్చి 5, కలియుగ వైకుంఠంగా పిలిచే ప్రపంచ ప్రఖ్యాత తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో సౌరకాంతులు వెలుగులు విరజిమ్మనున్నాయి. తిరుపతి దేవాలయం కోసం సౌర ఫొటోవోల్టాయిక్ పవర్ ప్రాజెక్టులను స్థాపించడానికి ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్ (ఎన్వీవీఎన్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. తిరుపతి, తిరుమల కొండలపై అనేక ప్రదేశాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లను ఎన్వీవీఎన్ నిర్మిస్తుంది. వీటినుంచి ఉత్పత్తయ్యే సౌరశక్తిని టీటీడీ కొనుగోలు చేస్తుంది.ఎన్వీవీఎన్ ఇప్పటికే టీటీడీ అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించింది. ప్రాజెక్టు ప్రతిపాదిత స్థలాలను పరిశీలించింది. అనంతరం తమ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపిందని టీటీడీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్టుల స్థాపనకు కావాల్సిన భూమిని 25 ఏళ్లకు టీటీడీ సమకూరుస్తుంది. తిరుమల ఆలయానికి విద్యుత్ అవసరాలను గ్రీన్ ఎనర్జీ ద్వారా తీర్చాలని టీటీడీ భావిస్తోంది. శేషాచలం కొండ శ్రేణుల్లోని ధర్మగిరిపై 25 ఎకరాల్లో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి దాని నుంచి ఐదు మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి ఆలయ నిర్వాహకులు గతేడాది ప్రణాళిక రూపొందించారు. ఒప్పందం అనంతరం ఈ ప్రాజెక్టుకు అయ్యే మూలధన వ్యయాన్ని ఎన్వీవీఎన్ భరిస్తుంది. సోలార్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 ఏళ్లపాటు టీటీడీ కొనుగోలు చేస్తుంది. కొనుగోలు ధర యూనిట్‌కు రూ.3 కంటే తక్కువ ఉండే అవకాశం ఉంది. అయితే ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు చెల్లించాల్సిన ధరను సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సీఈఆర్సీ) నిర్ణయిస్తుంది.తిరుమల ఆలయాన్ని ఇంధన సామర్థ్య కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తామని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ గతేడాది ప్రకటిం చింది. ఇప్పటికే ఉన్న పంపుసెట్లు, ఎయిర్ కండిషనర్లు, సీలింగ్ ఫ్యాన్‌లను మార్చాల్సిన అవసరాన్ని ప్రాథమిక ఆడిట్ ద్వారా గుర్తించింది. దీనివల్ల ఆలయానికి ఏటా రూ.4.5 కోట్లు ఆదా అవనుంది. న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తో కలిసి పలు ఏజెన్సీలు తమ పరిధిలోని కళాశాలలు, పాఠశాలలు, ఆలయ భవనాల్లో రూఫ్‌టాప్ సోలార్ సిస్టంలను ఏర్పాటు చేయాలని టీటీడీ ప్రయత్నిస్తోంది.

## 487 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

బద్వేలు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి నగర్ లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 4 87 బస్తాల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు బద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆధ్వర్యంలో గోపవరం తాసిల్దార్ పోకల రమణారెడ్డి రెవెన్యూ సిబ్బంది దాడులు నిర్వహించి ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు ఇంత భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుకోవడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి ప్రగతి నగర్ లో మల్లమ్మ గుడి సమీపములో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ రమణారెడ్డి తెలిపారు బోడపాడు రామి రెడ్డి అనే వ్యక్తి ఈ విషయాన్ని నిల్వ ఉంచిన ట్లు ఆయన తెలిపారు రామి రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు

# కాలువలో వాలీబాల్

గోకవరం, ఆరు బయట ఆటలు ఆడుతూ ఉండటం చూస్తూ ఉంటాము.. ఇండోర్ గేమ్స్ చూసే వాళ్ళు ఉన్నారు...వర్షంలో సరదాగా ఆడే ఆటలు చూశాము... సముద్రం వద్ద ఆటలు ఆడుతునట్లు సినిమాల్లో చూశాము...అలాగే కాలువల్లో ఈతలు కొట్టడం రోజు చూస్తున్నాము..కానీ కాలువల్లో వాలీబాల్ ఆడటం ఎక్కడైనా చూశారా... దాదాపుగా లేదు అనే సమాధానం వస్తుంది... కాలువల్లో కూడా వాలీబాల్ ఆడొచ్చని కొందరు కుర్రాళ్ళు చూపిస్తున్నారు... గోకవరం మండలం అచ్యుతపురం గ్రామ సమీపంలో పుష్కర కాలువ ఉంది.. పంట పొలాలకు సాగునీరు, పశువులకు తాగునీరు అందిస్తుంది.. ఈ కాలువలో కుర్రాళ్ళు బాగా ఈతలు కొడుతూ ఉంటారు.. పెద్దగా లోతు లేకపోవటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువే..ఈ గ్రామంలో క్రీడా మైదానం కూడా లేదు.. ఆటలు ఆడుకునే స్థలం లేదు అని కుర్రాళ్ళు చెపుతున్నారు.. వీరంతా పుష్కర

### పుష్కర కాలువలో వాలీబాల్ ఆడుతున్న కుర్రాళ్ళు అందర్ని ఆకట్టుకుంటున్న కాలువలో ఆట

కాలువలో సరదాగా వాలీబాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు.. వాలీబాల్ తీసుకుని వెళ్లి కాలువలో ప్రాక్టీస్ చేస్తున్నారు.. ఈ విధంగా చేస్తే ఆట బాగా వస్తుందని చెపుతున్నారు..తాము ఆడుకునేందుకు ఆట స్థలం లేదని అంటున్నారు.. గ్రామంలో పెద్దలు, అధికారులు ఒక ఆట స్థలాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.. వీరితో పాటు ఇంకా ఆటలు పై శ్రద్ధ ఉన్నవాళ్ల నేర్చుకోవటానికి, ఆడుకోవటానికి ఉపయోగంగా ఉంటుంది... ఏది ఏమైనా కుర్రాళ్ళకు ఆట పై ఉన్న ఇంట్రెస్ట్ ని అందరు గమనించాల్సిందే..అలాగే కాలువలో ఆడటం కూడా ప్రమాదమే.. అది కూడా మర్చిపోకూడదు..

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో మండల సర్పంచ్ ఛాంబర్స్అధ్యక్షుడు సుంకర సీతారాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సర్పంచులు మరియు ఏఎంసీ చైర్మన్ సుంకర ఇందిరా..జగన్ సంక్షేమ పాలనకు 1000 రోజులు పూర్తినా శుభ సందర్భంగా మండల సర్పంచ్ లు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు పాలాభిషేకం చేసి.. స్వీట్లు పంచి పెట్టి హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచంట మండలం సర్పంచ్ చాంబర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతారాం మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ లో భాగంగా నవరత్నాల్లో ఉన్న ప్రతి సంక్షేమ పథకాలు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు.. మడమ తిప్పని మాటతప్పని ప్రజా నాయకుడు ఉన్నారంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు..

## కొడుకు పట్టించుకోవడమే లేదని తల్లి నిరాహార దీక్ష

గన్నవరంకన్న కొడుకు పట్టించుకోవడంలేదని ఒక తల్లి ఇంటిముందు నిరాహారదీక్షకు దిగింది. తనకొడుకు, భర్త చేసిన అప్పులు తన మీద వేసి పారి పోయాడు అని ఆవేదన వ్యక్తం చేస్తోంది. పోలీసులకు, అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలు గరిమెళ్ల సత్యనాగకుమారి మాట్లాడుతూ పది సంవత్సరకాలంగా అధికారులు చుట్టూ తిరుగుతున్నా నన్ను పట్టించుకోవడం లేదని ఇంటి ముందు ఆమరణ నిరాహారదీక్ష దీగానని అన్నది. చావ నైనాన చస్తా.. నాకు న్యాయం జరిగే అంతవరకు నేను ఆమరణ దీక్ష చేస్తాను అని అంటోంది. స్పందన లో ఎన్ని సార్లు తన సమస్యా గురించి తెలిపిన నాకు న్యాయం జరగలేదు. తన నివాసం చుట్టూ పక్కల ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న ప్రదేశం లో గోడ కి పోస్టర్లు అంటించిన వైనం ఇది. ఇప్పటి కైన ప్రభుత్వం స్పందించి నా కొడుకు నా దగ్గరకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కన్నీటితో అర్థిస్తోంది.

# పాసింజర్ రైలులో మంటలు..రెండు బోగీలు దగ్ధం



మీరట్: షహరాన్‌పూర్ నుంచి ఢిల్లీ వెళ్తున్న ప్యాసింజర్ ట్రైనులో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని దౌరాల రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బోగీలు దగ్ధం కాగా, తక్కిన బోగీలకు మంటలు విస్తరించకుండా ఇంజన్ నుంచి వాటిని సెపరేట్ చేయడంతో భారీ ప్రమాదం తప్పింది. 04460-షహరాన్‌పూర్ ఢిల్లీ జంక్షన్ ఎంఇఎంయూ స్పెషల్‌లోని ఒక కోచ్‌లో మంటలు చెలరేగినట్టు ప్రాథమిక సమాచారం. మంటలను ఆర్పివేశామని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఎవరూ గాయపడలేదని ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వైకే ఝూ తెలిపారు.భారీ ప్రమాదం జరక్కుండా ప్రయాణకులు కిందకు దిగి ఇంజన్, మంటల్లో చిక్కుకున్న బోగీల నుంచి ఇతర బోగీలను వేరుచేశారు. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో షహరాన్‌పూర్ బయలుదేరిన రైలు దౌరాలా స్టేషన్ సమీపానికి వచ్చేసరికి ఒక కంపార్ట్‌మెంట్‌లో మంటలు వచ్చాయని, 7.10 గంటలకు దౌరాలా స్టేషన్‌కు వచ్చేసరికి రెండు బోగీలు మంటల్లో కాలిపోయాయని మీరట్ సిటీ రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ ఆర్‌పీ శర్మ తెలిపారు. మంటలు చెలరేగిన బోగీల నుంచి ఇతర బోగీలను ప్రయాణికులు సెపరేట్ చేసి, సురక్షితంగా అంతా బయటపడినట్టు చెప్పారు. అనంతరం రెండు బోగీల్లోని మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చినట్టు తెలిపారు.

## సమస్యలు పరిష్కారం కావడంలేదు

### టీడీపీ కార్పొరేటర్ల మండిపాటు

కాకినాడ మురికి నీటి పారుదల మీద దృష్టి పెట్టాము అని పాలకులు కౌన్సిల్ సమావేశంలో చెప్పడమే గానీ, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారని, పారిశుధ్యం పై కూడా సరైన శ్రద్ధ లేదని టీడిపి కార్పొరేటర్లు మండిపడ్డారు.శనివారం, మచిలీపట్నం కార్పొరేషన్ 45వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్, మారకాన్ని సమతా కీర్తి, టీడిపి కార్పొరేటర్లు, రాళ్ల కొట్టు రాము, దింట కుర్తి సుధాకర్, 45వ డివిజన్ టీడిపి ఇంచార్జి పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో గల డ్రైనేజీ లను పరిశీలించి, డివిజన్ లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని 45వ డివిజన్ సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ, ఏ రామాంజనేయులు కు 45వ డివిజన్ లోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మచిలీపట్నం కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలో వీధిలైట్లు చాలాచోట్ల వెలగని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్ పరిధిలో శానిటేషన్ సరిగ్గా లేనందున దోమలు డ్రైనేజీ లలో నిల్వ ఉండి సాయంత్రం 5 గంటలకే దోమల బెడద తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున, డ్రైనేజీ లలో దోమల మందు పిచికారి చేసి దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డివిజన్ ప్రజల తరపున కోరారు. డివిజన్ లో వీధి కుక్కలు, పందులు ఎక్కువగా సంచరించడం తో ప్రజలు భయపడుతున్నారు. డివిజన్ లో మంచినీరు ఏ టైములో వస్తున్నాయో ప్రజలకు సరిగ్గా తెలియటం లేదు, వచ్చే మంచినీరు కూడా మురుగుగా వస్తున్నాయి, కాబట్టి డివిజన్ లో మంచి నీటి పై సరిగా ప్రజలకు అవగాహన కల్పించి, మురుగుగా నీరు రాకుండా చూడాలని డివిజన్ ప్రజల తరపున కోరారు.

## అబ్బురపరిచిన నేచురల్ లివింగ్ ఎక్స్ పో

### వీసీసీఐ ఉమెన్స్ వింగ్ ను అభినందించిన మేయర్

విశాఖపట్నం, మార్చి 5 సహజసిద్ధ ఉత్పత్తులు కనువిందు చేశాయి. సేంద్రియ పంటలు ఆకట్టుకున్నాయి. వైజాగ్ పటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా విభాగం ఆధ్వర్యంలో హోటల్ ఫాం బీచ్ లో ఏర్పాటు చేసిన నేచురల్ లివింగ్ ఎక్స్ పో అబ్బురపరిచింది. ఈ ఎక్స్ పోను శనివారం జీవీఎంసీ మేయర్ గొలగాని వెంకట హరికృష్ణ కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం వినియోగించే ఉత్పత్తులను సహజ, పర్యావరణ అనుకూలమైన వాటిని ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన వీసీసీఐ మహిళా వింగ్ ను అభినందించారు. మహిళలు పారిశ్రామికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ అధ్యక్షురాలు యడవల్లి హేమ మాట్లాడుతూ వీసీసీఐ మహిళా విభాగం ఏటా ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నట్టు చెప్పారు. ఈ ఎక్స్ పో వల్ల ఓ వైపు పారిశ్రామిక ప్రోత్సాహంతో పాటు ప్రజల్లో అవగాహన పెంపుదలకు దోహదపడుతుందని వివరించారు.ఈ ఎగ్జిబిషన్‌లో వ్యక్తిగత వినియోగం, గృహావసరాలు, సేంద్రీయ పండ్లు, కూరగాయలు, సహజ ఉత్పత్తుల వినూత్న వినియోగం, ఆరోగ్య ఆహారాల మరెన్నో ఉత్పత్తుల శ్రేణిని చిత్రీకరించే 40 కంటే ఎక్కువ విభిన్న స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఉపాధ్యక్షురాలు జీజా వల్సరాజ్ మాట్లాడుతూ రసాయనాలు, ప్లాస్టిక్‌ని ఉపయోగించడం వల్ల కలిగే నష్టంపై ప్రజల్లో ఇప్పుడిప్పుడే అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ఈ ఎక్స్ పోను ఏర్పాటు చేశామని చెప్పారు.

# పాకిస్థాన్‌పై తాలిబన్ల విమర్శలు



కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్‌కు పాకిస్థాన్ పంపించిన గోధుమలు నాసిరకంగా, నిరుపయోగకరంగా ఉన్నాయని తాలిబన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో నాణ్యమైన గోధుమలను పంపించిన భారత దేశానికి ఆఫ్ఘన్లు ధన్యవాదాలు చెప్తున్నారు. ఓ తాలిబన్ అధికారి పాకిస్థాన్‌ను విమర్శిస్తున్నట్లు కనిపిస్తున్న వీడియోను ఓ ఆఫ్ఘన్ పాత్రికేయుడు ట్వీట్ చేశారు. కొందరు ట్విటరాటీలు భారత్ తమ శాశ్వత మిత్ర దేశమని ప్రశంసిస్తున్నారు. ఆఫ్ఘన్ పాత్రికేయుడు అబ్దుల్‌హక్ ఒమేరీ ఇచ్చిన ట్వీట్‌లో, పాకిస్థాన్ విరాళంగా పంపించిన గోధుమలు తినడానికి పనికిరావని ఓ తాలిబన్ అధికారి చెప్పినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా జత చేశారు. నాణ్యమైన గోధుమలను పంపించినందుకు భారత దేశానికి ఆఫ్ఘన్లు ధన్యవాదాలు చెప్తున్నట్లు తెలిపారు. హమ్‌దుల్లా అర్బాబ్ ఇచ్చిన ట్వీట్‌లో, ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు నిరంతరం సహకరిస్తున్నందుకు భారత దేశానికి ధన్యవాదాలు చెప్పారు. మన ప్రజల మధ్య స్నేహ సంబంధాలు నిరంతరం, శాశ్వతంగా కొనసాగుతాయన్నారు. జైహింద్ అని నినదించారు. నజీబ్ ఫర్హోడిస్ అనే మరొక ట్విటరాటీ ఇచ్చిన ట్వీట్‌లో, పాకిస్థాన్ విరాళంగా ఇచ్చిన గోధుమలు నిరుపయోగంగా ఉన్నాయని, నాశనమయ్యాయని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్‌కు భారత దేశం ఎల్లప్పుడూ సహాయపడుతోందన్నారు. ఇదిలావుండగా, పాకిస్థాన్‌ను విమర్శించిన తాలిబన్ అధికారిని పదవి నుంచి తొలగించినట్లు సమాచారం. ఆఫ్ఘనిస్థాన్‌కు మానవతావాద సాయంగా గోధుమలను గత నెలలో భారత ప్రభుత్వం పంపించింది. రెండో విడతలో 2,000 మెట్రిక్ టన్నుల గోధుమలు గురువారం అట్టారీ నుంచి ఆఫ్ఘనిస్థాన్‌లోని జలాలాబాద్‌కు బయల్దేరాయి. మొత్తం 50,000 మెట్రిక్ టన్నుల గోధుమలను పంపిస్తామని భారత్ ప్రకటించింది. వీటిని ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆరోగ్య పథకంలో భాగంగా పంపిణీ చేస్తారు.

## రెండు ద్విచక్ర వాహనాల తో 19 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఐదుగురు స్మగ్లర్లు అరెస్ట్

తిరుపతి శ్రీకాళహస్తి రేంజ్ కెవిబి పురం పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 19 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఐదుగురు స్మగ్లర్లు ను అరెస్ట్ చేసి, ఎర్రచందనం రవాణా కు ఉపయోగిస్తున్న రెండు ద్విచక్ర వాహనాల ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ ఈ బి డైరెక్టర్ ఆవుల రమేష్ రెడ్డి సూచనలతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ మేడా సుందరరావు ఆదేశాలు మేరకు డీఎస్పీ మురళీధర్ పర్యవేక్షణలో ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్ టీమ్ శుక్రవారం నుంచి శ్రీకాళహస్తి నుంచి కెవిబి పురం వైపు గల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం రాగిగుంట సెక్షన్ కొండల ఆదవరం సమీపంలో ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తున్న వ్యక్తులను గమనించి వారిని చుట్టుముట్టారు. వారి నుంచి 19 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని కెవిబి పురం మండలానికి చెందిన పండేటి రామయ్య (27), ఆదూరు గోపాల్ (21), భీరం శేఖర్ (27), తొట్టంబేడు మండలానికి చెందిన ఆంబోతుల కృష్ణయ్య (60), నింద్ర మండలానికి చెందిన మావిళ్ళ శ్రీనివాసులు (32)లుగా గుర్తించారు. వీరిని అరెస్ట్ చేసి ఎర్రచందనం అక్రమ రవాణా కు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సిఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో ఎఫ్ ఆర్ ఓ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పోలీసుల సివిక్ కార్యక్రమాలు

విశాఖపట్నం విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన చింతపల్లి డివిజన్ పరిధిలోని మారుమూల గ్రామాలు అయినా చెందలపాడు. చౌడపల్లి. చింతపల్లి, గడపరాయి,కందులగది, పశువుల బంధ, అంతర్ ల, పెంటపాడు, చిన్న గెద్ద, గ్రామాల్లో సిఆర్పిఎఫ్ పోలీసులు సివిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వీరేంద్ర కుమార్ పాల్గొన్నారు.234 సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఆర్గనైజేషన్ బై డి/234బియన్ సిఆర్పిఎఫ్ పోలీస్ పేరుమీద గిరిజన బాధలను వృద్ధులను గుర్తించి వారికి దుప్పట్లు వంటసామగ్రి చీరలో దోమతెరలు స్కూల్ బ్యాగ్స్ బుక్స్ క్రీడాకారులకు వాలీబాల్ క్రికెట్ కిట్లు తదితర సామాగ్రిని అందజేశారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ దూడరాయ్ ఆ శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు ఏ ఎస్ ఐ లు జవాన్లు పాల్గొన్నారు

## పాలకొల్లులో టీడీపీ చేపట్టిన సైకిల్ యాత్రలో అపశృతి

### సైకిల్ పైనుంచి జారి కిందపడ్డ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

ఏలూరు మార్చ్ 5 పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో టీడీపీ చేపట్టిన సైకిల్ యాత్రలో అపశృతి దొర్లింది. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రమాదవశాత్తు సైకిల్ పైనుంచి జారి కిందపడ్డారు. వెంటనే అప్రమత్తమైన కార్యకర్తలు ఆయనను పైకి లేపారు. కాస్సేపు విరామం తీసుకున్న తర్వాత తిరిగి యాత్రను కొనసాగించారు. ఈ ఘటన దెందులూరు మండలం శింగవరం దగ్గర జరిగింది. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సైకిల్ యాత్ర చేపట్టారు. పాలకొల్లులోని టిడ్కో ఇళ్ల నుంచి అమరావతిలోని అసెంబ్లీ వరకు సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టారు. లబ్ధిదారుల ఆవేదనను తెలియజేసేందుకు, ఈ సమస్యను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించేందుకు ఎమ్మెల్య ఈ సైకిల్ యాత్ర చేపట్టారు. కాగా, శింగవరం వద్దకు చేరగానే ఏలూరు నియోజకవర్గం టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు సైకిల్ తాకి ఎమ్మెల్యే నిమ్మల కిందపడిపోయారు. అయితే, ఎమ్మెల్యేకు గాయాలేవీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కొంతసేపు విశ్రాంతి తీసుకుని తిరిగి సైకిల్ యాత్రను చేపట్టారు.అలాగే, పాలకొల్లులోని టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఆఫీస్ దగ్గర 36 గంటల ఇంటి దీక్ష చేపట్టారు. తమ ప్రభుత్వంలో 90 శాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినప్పటికీ.. మిగిలిన 10 శాతం పనులను ఈ ప్రభుత్వం చేయలేకపోతోందని ఎమ్మెల్యే నిమ్మల విమర్శించారు. టిడ్కో ఇళ్ళు ఉచితంగా ఇస్తామని ఆనాడు పాదయాత్రలో చెప్పిన జగన్.. ఇవాళ బ్యాంకు ఋణాల పేరు చెప్పి అమ్ముకొంటున్నారని ఎమ్మెల్యే నిమ్మల ఆరోపించారు. కార్యాలయాలు, ఇళ్లకు రంగులు వేయడంపై ఉన్న ప్రేమ, పేదల ఇళ్ళు పూర్తి చేయడంపై సీఎం జగన్‌కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు రంగుల పిచ్చి ఉంటే.. తాడేపల్లి రాజప్రాసాదానికి, ఇడుపులపాయ ఎస్టేట్‌కు, లోటస్ పాండ్‌కు, బెంగుళూరు ప్యాలెస్‌కు రంగులు వేసుకోవాలని వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి మడమ తిప్పాడు

## చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలి సిఐటియు

నంద్యాల మార్చి 5( విభారె) , రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మడమ తిప్పాడను అందుకని సిఐటియూ తరుపున మార్చి 11 వతేదిన చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చి 3, 4, 5 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం ముందు రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు . ఈ రిలే నిరాహార దీక్షలకు యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య అధ్యక్షత వహించగా సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్ దీక్షలో కూర్చున్నారు. సి.వినోద్ ,ఎల్ .వెంకటస్వామి,జి.గుణవర్ధన్ ,జె.గణేష్ ,పి.ఎం.వెంకటస్వామి,పి.బ్రహ్మయ్య,ఎస్ .ఎస్ విజయ్ కుమార్ ,డి.చిన్న మౌలాలి,డి.యోహాన్, డి.రఫీ ,లకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు ,సిఐటియు పట్టణ కార్యదర్శి కె.మహమ్మద్ గౌస్ , యూనియన్ కార్యదర్శి భాస్కరాచారిలు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కె మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 7 ను రద్దు చేయాలనీ , వేతనాలను పెంచాలని, ఇప్పటికే గత మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులందరికీ చదువు సీనియార్టీ ప్రకారం వేతనాలు పెంచాలని , 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మునిసిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం గతం లో ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి -సమాన వేతనం అమలు చేయాలనీ, పర్మినెంట్ చేయాలనీ, మునిసిపల్ కార్మికులు కు జీవో నెంబరు ,1615 అమలు చేయాలనీ అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం కు మునిసిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని, ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మునిసిపల్ కార్మికులకు లక్ష రూపాయలు వేతనం ఇచ్చిన తక్కువే, కాంట్రాక్టు ఔ అవుట్ సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తామని అన్న ముఖ్య మంత్రి గారు మాట తప్పారు,మడమ తిప్పారని, ఇప్పటికైనా ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలని ప్రభుత్వం దిగి రాని పక్షంలో మార్చి 11న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రభుత్వమే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, కరిముల్లా, లతో పాటు 40మంది నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నేడు శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గా లో ప్రత్యేకఫతేహాలు

## ప్రత్యేక ఫతేహాలలో భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి పీఠాధిపతులు మున్న పాషా

కొత్తకాం మార్చి 5( విభారె) , మండల కేంద్రంలో వెలసిన మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో నేడు ప్రత్యేక ఫతేహాలు జరుగును అని 11వ పీఠాధిపతి మున్న పాషా పత్రికా సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ మహా మాన్విత జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాకు ధర్మకర్తగా 10 వ పీఠాధిపతులుగా అత్యున్నత స్థాయిలో అభివృద్ధి పరిచి కులమత అతీతంగా భక్తులకు సన్మార్గంలో నడిపి స్వర్గస్తులైన సయ్యద్ షా సాహెబ్ పీర్ చిస్తీ నేడు 40 రోజు చైలుమ కార్యక్రమాలు సాయంత్రం 6 గంటలకు దర్గాలో ప్రత్యేక ఫతేహాలు జరుగునని పీఠాధిపతులు తెలిపారు. మరియు సోమవారం 7 తరికు స్వర్గస్తులైన పీఠాధిపతులు ధర్మకర్త బళ్లారి జిల్లా కురుగొడ్ గ్రామం నందు భోజన కార్యక్రమములు ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగును అని తెలిపారు. అనంతరం అం బీదర్ బళ్ళారి బీజాపూర్ రాయచూర్ కర్నూల్ గుల్బర్గా పీఠాధిపతులు వచ్చి కురుగొడ్ లో వెలసిన సయ్యద్ సయ్యద్ షా సాహెబ్ పీర్ చిస్తీ దర్గాలో పీఠాధిపతులు నియమించుకుని సమావేశంలో తెలిపారు ఈ కార్యక్రమంలో దర్గా సిబ్బంది ఉన్నారు.

# శ్రమజీవుల చైతన్యమే సిపిఎం లక్ష్యం

## శాశ్వత పేదరిక నిర్మూలన మరిచిన పాలకులు
## 2024 ఎన్నికల్లో మోడీ గద్దె దిగాక తప్పదు
## సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్

బద్వేలు మార్చి 5( విభారె) బద్వేలు స్థానిక సుందరయ్య భవనం నందు శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల సీపీఎం సభ్యుల ప్రాంతీయ సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులకు సిపిఎం మండల కార్యదర్శి ఎం ప్రసాద్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ....... సిపిఎం లక్ష్యం, సంపద సృష్టికర్తలు, మెజారిటీ ప్రజలైన శ్రమజీవుల చైతన్యమే ప్రధాన లక్ష్యమన్నారు. దేశంలో పేదరికం నిర్మూలన కార్యక్రమం కేంద్రం లోని నేటి బీజేపీ ప్రభుత్వం వద్ద లేదని వారు తెలిపారు. భారత రాజ్యాంగం అమలు పూర్తిగా పక్కన పెట్టి, దేశ సెక్యులర్, ఫెడరల్, డెమోక్రటిక్ , సోషలిస్ట్ అంశాలను తోసిపుచ్చి , ఆ స్థానంలో కాలం చెల్లిన మధ్యయుగాల నాటి మతతత్వం, మూఢనమ్మకాలు , ఆధ్యాత్మిక విశ్వాసాలు ప్రవేశ పెడుతున్నారని, విద్యను వ్యాపారీకరణ , మతతత్వ వికరణ చేస్తున్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా నేడు పోరాడాల్సిన బాధ్యత, నూతన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత కమ్యూనిస్టుల పైన ఉ ందని, 2024 లో దేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగక తప్పదన్నారు, గడిచిన ఏడు సంవత్సరాలలో 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి, నేటికీ 16 రాష్ట్రాలకు దిగజారిందని, ఇందులో పది రాష్ట్రాలలో సంకీర్ణ ప్రభుత్వాలు ఉన్నాయని, ఆరు రాష్ట్రాల్లోనే పూర్తి మెజారిటీతో ఉందని దీనిని బట్టి బీజేపీ బలహీనపడుతుందని తెలుస్తోందన్నారు

# బాల్యంలోనే వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరం

నంద్యాల మార్చి 5( విభారె) , బాల్య వివాహాల ప్రోత్సహించిన. జరిపించిన. చట్టప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష .లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రవీణ. అన్నారు.శనివారం నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయం లోనంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రవీణ. సంబంధిత అధికారులతో బాల్య వివాహాల పై డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. మాట్లాడుతూ ఈరోజు బాల్య వివాహాల పై డివిజన్ స్థాయిలో ని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాసుల లో ఎక్కువమంది బాల్య వివాహాలు జరిపించే అవకాశం ఉందని కావున పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు గాను గ్రామస్థాయిలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయాలని ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ. గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ పరిధిలోని పాఠశాల ఉపాధ్యాయుడు. గ్రామ పంచాయతీ మహిళ వార్డు మెంబర్. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులోని ఒక మహిళా సభ్యురాలు. స్వచ్ఛంద సంస్థ వారు కమిటీ గా ఉండి బాల్య వివాహాలు జరగకుండా నివారించవలసిన అవశ్యకత ఉందన్నారు. మండల స్థాయిలో మండల తహసీల్దార్. సి డి పి ఓ. అంగన్వాడి సూపర్వైజర్ సచివాలయంలోని మహిళా పోలీస్ తదితరులు టీమ్గా ఉండి బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవలసిన ఆవశ్యకత ఉ ందన్నారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే ఈ కమిటీ తెలియజేస్తే వారు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల స్థాయి లోనే తహసిల్దార్ తహసిల్దార్ ఏ కాకుండా మండల మెజిస్ట్రేట్ అని కూడా తెలియజేశారు 21 సంవత్సరాలు దాటిన యువకుడికి 18 సంవత్సరాలు దాటిన యువతి కి మాత్రమే వివాహాలు జరిపించాలని అన్నారు. జరిగిన ప్రతి వివాహము రిజిస్ట్రేషన్ అయి ఉండాలని రిజిస్టర్ ఆఫీస్ ఎందుగాని. సచివాలయాల ఎందుగాని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివాహాలు జరిపించే మత పెద్దలు చట్టప్రకారం వయసు తెలుసుకొని వయస్సుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించి అనంతరం వివాహము జరిపించాలని . ప్రభుత్వ ఖాజి లకు మతపెద్దలకు తెలియజేశారు. శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రవీణ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం2006 ప్రకారం బాల్య వివాహాలు ప్రోత్సహించిన. జరిపించిన. చట్టప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష .లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది. అన్నారు. ఈవా అవగాహనలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను గురించి తల్లిదండ్రులకు తెలియజేసి వారిని చైతన్యవ ంతులుగా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు కులమతాలకతీతంగా ఈ కార్యక్రమం చేపట్టాలని అన్నారు బాల్య వివాహాలు జరుగుతున్నట్టుగా తెలిస్తే బాల్య వివాహాల నిరోధక చట్టం కమిటీ దృష్టికితేవా ళ్లని. అత్యవసరమైతే1098 కి లేదా 100 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి విషయం తెలియ చేయవచ్చున్నారు మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు అమ్మ ఒడి. విద్యా దీవెన. విద్యా కానుక. పాఠశాలలో సమ దుస్తులు. వంటి కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి విద్యార్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఆ.ఎ.వానీ అల్లిపిరా. నంద్యాల సి డి పి వో లు. లీలావతి దేవి. చంద్రకళ. నంద్యాల రెవెన్యూ డివిజన్ లోని సి డి పి వో లు. అంగన్ వాడి సూపర్వైజర్లు డివిజన్లోనే తహసీల్దార్లు స్వచ్ఛంద సంస్థల వారు తదితరులు పాల్గొన్నారు.

# 25 వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సుడిగాలి పర్యటన


## సమస్యలు పరిష్కరించాలని కోరిన వైస్ చైర్మన్
## షాదీఖానా నిర్మించాలని కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్
## టెండర్లు పిలిచి పూర్తి చేస్తామన్న కమిషనర్

నందికొట్కూర్ మార్చి 5( విభారె) పట్టణంలోని 25 వ వార్డులో ఉదయం మున్సిపల్ కమిషనర్ కె.వి మధుసూదన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు . పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ తెలిపారు. ఆత్మకూరు రోడ్ లో ఉన్న షాది ఖానా పూర్తి చేయాలని రెండవ వార్డ్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. జిల్లా అధికారులతో ఈ విషయం పై చర్చించి కొత్త టెండర్లు పిలిపించి షాది ఖానా మరియు డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు .అనంతరం బైరెడ్డి శేషాశెనరెడ్డి నగర్ బైపాస్ రోడ్ లో ఉన్న డ్రైనేజీ సమస్యలను కార్మికులతో పనులు చేయించి,డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఏఈ భాను ప్రతాప్,శానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ రంగన్న,వార్డ్ ఎలక్ట్రికల్ సిబ్బంది,వైస్సార్సీపీ నాయకులు ముజీవ్,మార్కెట్ రాజు,చంద్ బాషా, లు పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన స్పెల్బీ పోటీలు

ఎమ్మిగనూరు నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం నాడు రెండో వార్షిక స్పెల్బీ పోటీలు స్థానిక బుధవారపేట నందుగల మెరిడియన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి సుమారుగా వెయ్యికి పైగా విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనగా సబ్ జూనియర్స్ జూనియర్స్ సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో అత్యధికంగా ప్రతిభ కనపరిచిన 28 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించడం వలన కమ్యూనికేషన్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అభివృద్ధి చెందుతాయని తెలిపారు .స్పెల్ బి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ ఏజీఎం రమేష్ కుమార్ , ఆర్ ఐ వేణుగోపాల్, దుర్గా లక్ష్మి మరియు ఆర్ ఎన్ డి హెడ్స్ నరేష్ ,భారతి ,రూప్ కోచ్ లు,కోఆర్డినేటర్స్ , ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# భీమ్లా కూడా... అమెజాన్ కు గట్టి దెబ్బ కొడుతున్న స్టార్ ఓటీటీ




ప్రస్తుతం ఓటీటీ ల మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. దాంతో నిర్మాతల పంట పండుతోంది. పెద్ద హీరోల సినిమాలన్నీ కూడా మొన్నటి వరకు అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయ్యేవి. వారు మాత్రమే భారీ మొత్తాన్ని పెట్టి కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చే వారు. ఆ తర్వాత జీ 5 వారు కూడా భారీ మొత్తంలో సినిమాలను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చారు. అమెజాన్ మరియు జీ 5 వారికి పోటీ అన్నట్లుగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ దూకుడు పెంచింది.ఇండియాలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు చాలా కాలంగా మంచి బ్రాండ్ ఇమేజ్ ఉన్న విషయం తెల్సిందే. క్రికెట్ మ్యాచ్ లను మొదలుకుని ఎన్నో ఎంటర్ టైన్మెంట్ ఛానల్స్ ను మరియు టీవీ సీరియల్స్ ను అందిస్తున్న కారణంగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు ఇండియాలో అత్యధిక సబ్ స్క్రైబర్స్ ఉన్నారు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు సినిమాల విషయంలో వారు వెనక పడటం తో అమెజాన్ టాప్ కు చేరే అవకాశాలు మెరుగయ్యాయి.దాంతో డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వారు జాగ్రత్త పడ్డారు. అన్ని భాషల్లో కూడా పెద్ద సినిమాలు.. చిన్న సినిమాలు అనే తేడా లేకుండా క్రేజీ సినిమాలను కొనుగోలు చేస్తోంది. అందుకోసం భారీగా ఖర్చు చేసేందుకు సిద్దం అయ్యింది. ఈమధ్య కాలంలో తెలుగు లోనే వరుసగా సినిమాలను వీళ్లు కొనుగోలు చేస్తున్నారు. బాలయ్య నటించిన అఖండ సినిమా ను ఫ్యాన్సీ రేటుకు కొనుగోలు చేసేందుకు అమెజాన్ ముందుకు వచ్చినా అంతకు మించి ఇచ్చేందుకు డిస్నీ వారు ముందుకు రావడంతో అఖండ సినిమా డిస్నీ వారికే దక్కింది.డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో అఖండ తర్వాత మరిన్ని కొత్త సినిమాలు రాబోతున్నాయి. ఇటీవలే తమిళ స్టార్ హీరో నటించిన మారన్ సినిమా ను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లుగా ప్రకటించిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్ పలు తెలుగు సినిమాలను కూడా దక్కించుకునేందుకు గాను చర్యలు చర్చలు జరుపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలోనే తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భీమ్లా నాయక్ ను కూడా దక్కించుకున్నట్లుగా తెలుస్తోంది.భీమ్లా నాయక్ సినిమా ను అమెజాన్ ప్రైమ్ లేదా జీ 5 కొనుగోలు చేస్తాయని అంతా భావించారు. కాని అనూహ్యంగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వారు భారీ మొత్తానికి ఈ సినిమాను కొనుగోలు చేశారనే వార్తలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన ఒప్పందం కూడా జరిగిందని అంటున్నారు. అతి త్వరలోనే స్ట్రీమింగ్ కు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చే అకవాశాలు ఉన్నాయి. నాలుగు వారాల తర్వాత స్ట్రీమింగ్ చేసేలా ఒప్పందం చేసుకున్నారట.అఖండ సినిమా వల్ల డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు అత్యధిక లాగిన్స్ వచ్చాయని అంటున్నారు. ఇదే సమయంలో బిగ్ బాస్ నాన్ స్టాప్ మరియు క్రికెట్ వల్ల మరింతగా ఈ ఓటీటీ కి మంచి ఆధరణ ఉ ంది. కనుక భీమ్లా నాయక్ ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు ఇవ్వడం ద్వారా ఎక్కువ మందికి సినిమా చేరువ అయ్యే అవకాశాలు ఉందని మేకర్స్ మరియు అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారట.

# పవన్ రీమేక్ లపై స్టార్ హీరో ఫ్యాన్స్ ట్రోలింగ్!




స్టార్ హీరో అభిమానుల మధ్య సోషల్ మీడియా వార్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మా హీరో గొప్ప అంటే మా హీరో అని నిత్యం ఏదో వార్ తెరపైకి వస్తూనే ఉంటుంది. ముఖ్యంగా కోలీవుడ్ ఈ తరహా యుద్దాలు ఎక్కువగా జరుగుతుంటాయి.ఒకానొక సందర్భంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్-ఇలయ దళపతి విజయ్ అభిమానుల మధ్య ఇలాంటి వార్ నడిచింది. విజయ్ కెరీర్ ఆరంభంలో ఎక్కువగా తెలుగు చిత్రాల్నే రీమేక్ చేసి స్టార్ హీరోగా ఎదిగారు. 'చిరునవ్వుతో'...' పవిత్రబంధం'.. 'ఒక్కడు'.. 'నువ్వు నాకు నచ్చావ్'.. 'పోకిరి' లాంటి బ్లాక్ బస్టర్లని కోలీవుడ్ లో రీమేక్ చేసి సక్సెస్ లు అందుకున్నాడు విజయ్.ఈ నేపథ్యంలో పవన్ అభిమానులు విజయ్ అభిమానులు టార్గెట్ గా సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించారు. తెలుగు రీమేక్ లతో హిట్లు అందుకున్న హీరో అంటూ విమర్శించే వారు. స్టార్ గా ఎదిగిన తర్వాత సొంత కథలు..హీరోయిజం ఎలివేషన్ ఉన్న పాత్రలు చేస్తున్నారు తప్ప! గతం ఏంటి? అని ఎప్పటికప్పుడు ఇద్దరి హీరోల మధ్య వార్ నడుస్తుంటుంది. అయితే ఇప్పుడా టైమ్ విజయ్ అభిమానులకు వచ్చింది. అందుకు కారణం పవన్ కళ్యాణ్ వరుసగా రీమేక్ చిత్రాల్లే నటించడమే కారణమైంది.పవన్ టార్గెట్ గా విజయ్ అభిమానులు పవన్ సహా అభిమానుల్ని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ కి 'అత్తారింటికి దారేది' తర్వాత సరైన సక్సెస్ లేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్'..'అజ్ఞాతవాసి' చిత్రాలు స్ట్రెయిట్ తెలుగు సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. కానీ అవన్నీ ఆశించిన ఫలితాలివ్వలేదు. దీంతో పవన్ రీమేక్ లపై పడ్డారు. సర్దార్ కి ముందు 'గోపాల గోపాల'లో అతిధి పాత్రలో నటించారు. అది బాలీవుడ్ లో విజయం సాధించిన 'ఓ మైగాడ్' కి రీమేక్. ఆ తర్వాత మరో బాలీవుడ్ చిత్రం 'పింక్' ని 'వకీల్ సాబ్' టైటిల్ తో రీమేక్ చేసారు. ఈ సినిమా యావరేజ్ గా ఆడింది. ఇటీవలే 'భీమ్లా నాయక్' తో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఇది మలయాళం సినిమా 'అయ్యప్పున్నం కోషియమ్' కి రీమేక్ అన్న సంగతి తెలిసిందే. అలాగే పవన్ హీరోగా మరో రెండు కోలీవుడ్ హిట్ చిత్రాలు 'తేరి'..'వినోదయ సీతమ్' రీమేక్ లో నటిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. మొత్తంగా పవన్ కెరీర్ లో 14 రీమేక్ చిత్రాల్లో నటించారు.పవన్ సినిమాలు మొత్తం ఇప్పటివరకూ 28కి పైగా ఉంటాయి. అందులో సగం రీమేక్ లు కావడంతో విజయ్ ఫ్యాన్స్ టైమొచ్చిందే తడవుగా విమర్శలు గుప్పిస్తున్నారు. సొంత కథల్లో నటించాలంటూ సూచనలు ఇస్తున్నారు. అయితే పవన్ ని పవర్ స్టార్ గా మార్చింది మాత్రం తెలుగు కథలేనన్నది నిపుణుల మాట. తెలుగు స్క్రిప్ట్ లతోనే పవన్ నటుడిగా ఉన్నత స్థానానికి చేరుకున్నారని అభిమానులు సైతం ఎటాకింగ్ దిగుతున్నారు.

# యంగ్ టైగర్ సైలెంట్ మోడ్ లోకి వెళ్లారా?

స్టార్ హీరోలంతా ఎవరి ప్రాజెక్ట్ లతో వారు బిజీగా వున్నారు. కానీ ఒక్క స్టార్ హీరో మాత్రం సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారా? అంటే టాలీవుడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. స్టార్ హీరోలు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ మూవీ 'ఆర్ ఆర్ ఆర్'. రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ కోసం దేశ వ్యాప్తంగా వున్న అభిమానులు గత కొన్ని నెలలుగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత కొన్ని నెలలుగా రిలీజ్ వాయిదా పడుతూ వస్తున్న ఈ మూవీ ఎట్టకేలకు మార్చి 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జరవరి 7న సంక్రాంతి బరిలో నిలవాల్సిన ఈ మూవీ కరోనా థర్డ్ వేవ్.. ఒమిక్రాన్ కేసుల కారణంగా వాయిదా పడింది. పరిస్థితుల్లో మార్పులు ఏర్పడటంతో మళ్లీ థియేటర్ల వద్ద సినిమాల సందడి మొదలైంది. దీంతో ఫైనల్ గా ఈ మూవీని మార్చి 25న రిలీజ్ చేయడానికి చిత్ర బృందం రెడీ అయిపోయింది. త్వరలోనే ప్రమోషన్స్ ప్రారంభం కాబోతున్నాయి.ఈ మూవీ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో రామ్ చరణ్ తన తదుపరి చిత్రానికి వెళ్లిపోయారు. శంకర్తో చరణ్ తన 15వ చిత్రాన్ని చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. అయితే ఎన్టీఆర్ మాత్రం ఎలాంటి అప్ డేట్ ఇవ్వకుండా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారని తన తదుపరి చిత్రానికి సంబంధించిన ఎలాంటి అప్ డేట్ ఇవ్వడం లేదని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అయితే విశ్వసనీయ వర్గాల సమాచారం మాత్రం ఇందుకు భిన్నంగా వుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తన 30వ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణల యువ సుధా ఆర్ట్స్ పై సుధాకర్ మిక్కినేని ఈ మూవీని నిర్మించబోతున్నారు. పాన్ ఇండియా లెవెల్లో సరికొత్త కథతో రూపొందనున్న ఈ మూవీ కోసం ఎన్టీఆర్ సైలెంట్ గా సిద్ధమవుతున్నారట.డైరెక్టర్ కొరటాల శివ - ఎన్టీఆర్ ల కలయికలో గతంలో 'జనతా గ్యారేజ్' రూపొందిన విషయం తెలిసిందే. దీనికి మించిన కథతో పాన్ ఇండియా స్థాయిలో ఈ ప్రాజెక్ట్ వుండబోతోందని ఇప్పటికే దర్శకుడు కొరటాల శివ చెప్పేశారు. 'ఆచార్య' డిలే కావడం వల్ల ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతూ వస్తోంది.ఏప్రిల్ 29న 'ఆచార్య' రిలీజ్ కానున్న నేపథ్యంలో ఎన్టీఆర్ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకెళ్లడానికి దర్శకుడు కొరటాల శివ ప్లాన్ చేస్తున్నారట. ఇందులో భాగంగానే ఈ ప్రాజెక్ట్ కోసం ఎన్టీఆర్ సిద్ధమవుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన అఫీషియల్ న్యూస్ బయటికి రానుందని తెలిసింది.

# 'ఇప్పటికీ షాక్‌లోనే.. జీవితం మనం ఊహించినట్లు ఉండదు'



ఆస్ట్రేలియా లెజెండరీ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ హఠాన్మరణం క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. వార్న్ మరణాన్ని తోటి క్రికెటర్లు సహా అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. 52 ఏళ్ల వయసులోనే అర్థంతరంగా తనువు చాలించిన దిగ్గజానికి క్రీడాలోకం అశ్రు నివాళి అర్పిస్తోంది. టీమిండియా క్రికెటర్లు సైతం వార్న్‌కు నివాళి అర్పిస్తూ అతనితో ఉంద అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. తాజాగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు బీసీసీఐ నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, కోచ్ రాహుల్ ద్రవిడ్ సహా మిగతా క్రికెటర్లు వార్న్‌కు నివాళి ప్రకటించారు.ఈ సందర్భంగా టీమిండియా మెషిన్‌గన్ విరాట్ కోహ్లి వార్న్‌ను తలచుకుంటూ కాస్త ఎమోషనల్ అయ్యాడు. '' నిన్న రాత్రి దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ దూరమయ్యాడన్న వార్త తెలిసింది. వార్న్ చనిపోయాడన్న వార్త మొదట నేను నమ్మలేదు. అతను చనిపోవడం ఏంటని అనుకున్నా. కానీ అది నిజమని తెలిసిన తర్వాత దుఃఖం ఆపుకోలేకపోయా. నిజంగా జీవితం మనం ఊహించినట్లు ఉండదు. ఈ క్షణంలో బాగానే ఉన్నామనిపిస్తుంది.. కానీ మరుక్షణంలో ఏం జరగబోయేది ఎవరు చెప్పలేరు. జీవితం అనూహ్యమైంది.. కానీ ఊహించలేనిది.వార్న్ తన 15 ఏళ్ల క్రికెట్ జీవితంలో చాలానే చూశాడు. క్రికెట్ బంతిని అతనికంటే గొప్పగా ఎవరూ టర్న్ చేయలేరు. క్రికెట్ తర్వాత కూడా జీవితంలో చాలా చూస్తాడు అనుకున్నా.. కానీ 52 ఏళ్లకే ఇలా భౌతికంగా దూరమవుతాడని అనుకోలేదు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**